అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 14 ఫిబ్రవరి 2023

ముద్దవ్యాధులు లేకుండా జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పశువులకు ముద్దవ్యాధులు రాకుండా రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి,వైస్‌చైర్మెన్ జక్కులనాగేశ్వర్‌రావు అన్నారు.సోమవారం స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాలలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.పశువులకు ముద్దా లక్షణాలు కనిపించగానే వైద్యశాలలో ఉచితంగా చికిత్స చేయించుకోవాలన్నారు.మందులు అందు బాటులో ఉన్నాయన్నారు.అనంతరం మండల పశు వైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వైద్యశిబిరం ఏర్పాటుకు మున్సిపల్ చైర్‌పర్సన్ రూ.50 వేలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్.రెడ్డి, వాసు, వైద్యాధికారులు రూప్ కుమార్, మమత తదితరులు పాల్గొన్నారు.



నేడు మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చివ్వెంల

మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ ధరావత్ కుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ లక్ష్మీ సోమవారం తెలిపారు.సర్వసభ్య సమావేశానికి, మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, మండల కోఆప్షన్ సభ్యులు, గ్రామపంచాయతీ సర్పంచులు, మండల స్థాయి అధికారులందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.మండల స్థాయి అధికారులందరూ తమ తమ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

దిగజారుతున్న జీవన పరిస్థితులు

- హక్కుల కోసం పోరాడుతున్న జీపీ కార్మికులు

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రాతిపదిక లేకుండా అశాస్త్రీయంగా జీఓ నెం, 515 విడుదల చేయడంతో గ్రామ పంచాయతీ కార్మికుల జీవన పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయి. దీంతో గ్రామ పంచాయతీ కార్మికులు తమ హక్కుల కోసం పోరుబాట ఎంచుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నాం ఈ పాదయాత్ర ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆలేరు ఈ పాదయాత్ర15న చేరుకుంటుంది.ఉమ్మడి నల్గొండ లోని యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలలో41 గ్రామపంచాయతీలు 1750 మంది కార్మికులు ఉన్నారు. నల్గొండ జిల్లాలో 32 మండలాలు 244 గ్రామపంచాయతీలు 2600 కార్మికులు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 26 మండలాలు,276 గ్రామ పంచాయతీలు,945 కార్మికులు ఉన్నారు.

నాలుగు లేబర్ కోడ్లతో ఫలితం లేదు.కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లుగా తెచ్చింది. నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల గ్రామ పంచాయతీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తింపకుండా కుట్ర పన్నింది. ఎంతో కాలం నుండి కనీస వేతనం రూ. 26వేలుగా నిర్ణయించాలని కార్మిక సంఘాలు పోరాడుతుంటే, నరేంద్ర మోడీ ప్రభుత్వం రోజుకు 178(రూ.4,628 లు)గా కనీస వేతనం నిర్ణయించింది. లేబర్ కోడ్‌లతో పీఎఫ్, ఈఎస్ఎస్ఐ, తదితర కార్మిక చట్టాలు, సంక్షేమానికి నోచుకోని దుస్థితికి కార్మికులు ఆమడ దూరం నెట్టివేయబడ్డారు.

గ్రామ పంచాయతీ సిబ్బందిలో అత్యధికులు దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలకు చెందిన పేదలు. పాలకులు మారినా వీరి బతుకులు మాత్రం మారడం లేదు. 76 ఏండ్ల స్వాతంత్ర్యంలో నిర్లక్ష్యం, నిరాదరణకు గురైన వారు గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులే. గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులందరిని పర్మినెంట్ చేసి కనీస వేతనం నిర్ణయించాలని సుదీర్ఘకాలం పోరాడిన ఫలితం బీఆర్ఎస్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని కార్మికులు



ఆరోపిస్తున్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతున్నారు కనీస వేతనం నెలకు రూ. 26 వేలు నిర్ణయించాలని, ఆలోపు మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లుగా గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి జీఓ నెం. 60 ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

అ శాస్త్రీయమైన విధానం

500 జనాభాకు ఒక్క కార్మికుడు చొప్పున లెక్కించిన వేతనాన్ని రూ. 8,500 లుగా నిర్ణయించింది. అదనంగా ఉన్న కార్మికులకు ఎలాంటి వేతనాలు చెల్లించడం లేదు. ఒక్క కార్మికునికి ఇచ్చే వేతనాన్ని అక్కడ పనిచేసే కార్మికులందరూ పంచుకుంటున్నారు. ఫలితంగా రూ.3,500ల నుండి రూ.4,500లు మాత్రమే వేతనాలు పొందుతున్నారు. ఈ విదానం 'కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లు' ఉంది. ఉద్యోగ భద్రత కల్పించి, పర్మినెంట్ చేసి కనీస వేతనాలు పెంచాలని గ్రామ పంచాయతీ సిబ్బంది మొర పెట్టుకుంటే, నామమాత్రంగా వేతనాలు పెంచి గ్రామ పంచాయతీ సిబ్బంది. మెడకు ఉరితాడు బిగించారు. వివిధ కేటగిరీలను రద్దు చేసి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని తీసుకొచ్చారు. కలం పట్టిన కారోబార్, బిల్ కలెక్టర్ల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీశారు. జీఓ నెం.51కి ముందు గ్రామంలో గౌరవప్రదంగా జీవించిన కారోబార్‌లు మల్టీపర్పస్ వర్కర్ విధానం సాకుతో పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణ, ట్రాక్టర్స్ నడపడం, చివరకు ప్రజా ప్రతినిధుల ఇండ్లల్లో వ్యక్తిగత పనులు చేస్తున్నారు.

పాదయాత్రలో ప్రముఖులు

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవాధ్యక్షులు పాలడుగు భాస్కర్ నేతృత్వంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. గణపతిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తునికి మహేష్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పి. వినోద్ కుమార్‌లు బృందంగా పోరాటాల పురిటి గడ్డ, వీరనారి చిట్యాల ఐలమ్మ స్వగ్రామం పాలకుర్తి నుండి పట్నం ఎ (హైదరాబాద్) వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ పాదయాత్ర 28 వరకు కొనసాగుతుంది.28 మధ్యాహ్నం 2-00 గం.లకు ఇందిరా పార్క్ వద్ద ముగుస్తుంది.

విజయవంతం చేయండి .

గద్దం ఈశ్వర్, గ్రామపంచాయతీ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి



గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సాగుతున్న పాదయాత్రలో ఉద్యోగ, కార్మికులందరూ పాల్గొనాలి. ఈ పాదయాత్రకు వివిధ ఉద్యోగ, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతునివ్వాలి.



ప్రాక్టికల్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలి

- డీఐఓ దస్రునాయక్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈ నెల 15 నుండి మార్చి 2 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రభుత్వ నిబంధనల ననుసరించి సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, డీఈసీ కన్వీనర్ దస్రు నాయక్ అన్నారు. సోమవారం జిల్లా పరీక్షల కమిటీ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ సెంటర్స్ చీఫ్ సూపరింటెండెంట్‌లకు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ లెక్చరర్ అసోసియేషన్ భవనంలో అవగాహన సదస్సు డీఈసీ కన్వీనర్ దస్రు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాను నాయక్, నరేంద్ర కుమార్, మహమ్మద్ ఇస్మాయిల్ , హై పవర్ కమిటీ సభ్యులు బండ ధనరాజు అవగాహన కల్పించడం జరిగినది. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌లు, వివిధ యాజమాన్యాల ప్రధాన ఆచార్యులు పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారులు తప్పక హాజరుకావాలి

- హాజరుకాని అధికారిపై చర్యలు తప్పవు
- కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పకహాజరు కావాలన్నారు.హాజరు కాని వారిపై తగు చర్యలు తీసుకోబడతాయన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి విన్నపాలను స్వీకరించిన కలెక్టర్ ఆన్లైన్లో కూడా మండల అధికారులతో మాట్లాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించారు.ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత మండల అధికారులు అందరూ తహసీల్దార్ కార్యాలయంలో కానీ,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గాని తప్పక హాజరుకావాలన్నారు.ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు దారుడి సమస్యపై వివరణ ఇవ్వాలన్నరు. ఈరోజు జరిగిన ప్రజావాణిలో మఠంపల్లి మండలం, బక్కమంతులగూడెం గ్రామానికి చెందిన గుండ్లపల్లి పద్మ తమ వ్యవసాయ భూమి పాసుపుస్తకంలో నమోదు కాలేదని కలెక్టర్‌కు తెలపగా వెంటనే జిల్లా కలెక్టర్ ఆన్లైన్ ద్వారా మఠంపల్లి తహసీల్దార్ సాయిగౌడ్‌తో మాట్లాడి సర్వే చేసి వీరి భూమిని పుస్తకంలో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పద్మ మాట్లాడుతూ ఎన్నిసార్లు మండల కార్యాలయం చుట్టూ తిరిగిన సమాధానమివ్వని అధికారులు ప్రజావాణిలో ఆన్‌లైన్ ద్వారా



తాసిల్దార్ సమాధానం విన్న తర్వాత పద్మ కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపింది.ప్రజావాణి కార్యక్రమానికి కొన్ని శాఖలకు చెందిన అధికారులు సరిగా హాజరుకావడం లేదని గమనించడం జరిగిందని అధికారులు అందరూ ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి రాని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.సమయం వృథా కాకుండా వెబెక్స్ ద్వారా ఎంపీఓలు, ఏపీవోలు, మండల ఇంజనీర్స్, ఎంఈఓలు, ఏవోలతో, ఏఈఓలతో మొబైల్ ద్వారా మీటింగ్ తీసుకోబడతాయని మండల అధికారులందరూ యాప్ డౌన్లోడ్ చేసుకుని సిద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ పాటిల్ హేమంత కేశవ్, రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, డీఆర్వో రాజేంద్రకుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి పనుల నిర్లక్ష్యంపై గడ్డిపల్లిలో గ్రామస్తుల రాస్తారోకో

- దుమ్ము దూళితో ఇబ్బంది పడుతున్నాం
- అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

నవతెలంగాణ-గరిడేపల్లి

అధికారుల అలసత్వం... కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో విసుగుచెందిన గ్రామస్తులు రోడ్డెక్కారు.రహదారి నిర్మాణపు పనులు చేపట్టటంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో సూర్యాపేట - గరిడేపల్లి ప్రధానరహదారి పనులు చేపట్టటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటు సోమవారం సాయంత్రం 6 గంటల సమయంలో గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు. సుమారు రెండుగంటల పాటు నిరసన వ్యక్తం చేయటంతో రహదారికి ఇరువైపుల పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.పెన్‌పహాడ్ మండలం దూపహాడ్ నుంచి గరిడేపల్లి వరకు ఇటీవల రహదారి పనులు చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గడ్డిపల్లిలో తప్ప మిగిలిన రోడ్డు పనులను పూర్తిచేశారు. గడ్డిపల్లిలో మాత్రం కంకరపోసి రోలింగ్ చేసి వదిలివేశారన్నారు.దీంతో రోడ్డుపై దుమ్ము, దూళితో ప్రజలు సతమతమవుతున్నామని తెలిపారు. భగీరథ పైపులైన్ పగిలిన కారణంగా ఆలస్యమైందని తెలిసి భగీరథపైపైన్ కూడా బాగుచేసి రోజులు గడుస్తున్నాయని అయినా నిర్మాణపు పనులను ప్రారంభించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో రోడ్డెక్కాల్సి వచ్చిందని తెలిపారు. వాహనాలు వెళ్లే సమయంలో దుమ్ము, దూళితో అనారోగ్యపాలు కావాల్సి వస్తుందని, కొన్ని వాహనాల వేగానికి కంకరరాళ్లు వచ్చి



పాదాచారులకు తగిలి గాయాలపాలవుతున్నారని తెలిపారు. కంకరరోడ్డుపై కనీసం వాటర్‌ంక్తో నీళ్లు కూడా చల్లకుండ నిర్లక్ష్యంగా ఉంటున్నారని తెలిపారు. వారంరోజులుగా అడుతున్నా రోడ్డు ప నులు ఎందుకు చేపట్టడంలేదని ప్రశ్నించారు. రాస్తారోకో విషయాన్ని తెలుసుకుని అక్కడికి పోలీసులు వచ్చి గ్రామస్తులకు నచ్చచెప్పడంతో రాస్తారోకో విరమించారు.

రెండు రోజుల్లో పూర్తిచేస్తా

ఆర్అండ్‌బీ డీఈ-మహిపాల్‌రెడ్డి

రోడ్డు నిర్మాణపు పనుల్లో భాగంగా మిషన్ భగీరథ పైపులైన్ పగిలింది.దీంతో పనులలో ఆలస్యం జరిగిన మాట వాస్తవమే.రెండ్రోజుల్లో పూర్తి చేస్తాం.

కార్పొరేట్‌స్థాయిలో ప్రభుత్వ వైద్యం

- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

కార్పొరేట్ తలదన్నే విధంగా ప్రభుత్వాసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నట్టు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అసంక్రమిత వ్యాధుల నియంత్రణలో భాగంగా ఎన్‌సీడీ మందుల కిట్లను పేషెంట్లకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత సమైక్య పాలనలో తాగునీటి సమస్యల వల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యారకన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించుకున్నాక ప్రాణాంతకమారి కిడ్నీ సమస్యలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి పేద ప్రజలకు సరైన వైద్యం అందించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 9 డయాలసిస్ ఆసుపత్రులను ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రజలను ఎక్కువగా పీడిస్తున్న సమస్య వైద్యమని, ప్రజలకు సరైన వైద్య సేవలు అందించి కాపాడాలనే దృక్పథంతో కార్పొరేటు ఆసుపత్రులను తలదన్నే విధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. దేశంలోనే వైద్య సేవలలో తెలంగాణ రాష్ట్రం



ముందుందన్నారు.వైద్య రంగాన్ని గ్రామీణ ప్రాంతాలలో కూడా విస్తరించడం వల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా ప్రసూతి సేవలు ఎక్కువయ్యాయన్నారు. ముఖ్యమంత్రి ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారం చేస్తున్నారన్నారు. డయాలసిస్ పేషెంట్ల బాధ వర్ణణాతీతమని, హైదరాబాదు ఆసుపత్రులలో రెండు మూడు రోజులు వేచి చూడాల్సిన ఇబ్బందులను అధిగమించాలనే దృష్టితో జిల్లా కేంద్రాలలోనే వైద్యం చేయించుకునేలా ముందుకు పోతున్నామన్నారు. రాష్ట్రంలో 102 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించినట్టు తెలిపారు. ప్రసూతి శస్త్ర చికిత్సలు నియంత్రించి, సాధారణ డెలివరీలను ప్రోత్సహిస్తూ తల్లిబిడ్డల ఆరోగ్యం కోసం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. కేసీఆర్ కిట్స్, గర్భిణులకు ఆర్థిక సమాయం, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ఆడబిడ్డల పెండ్లికి ఆర్థికంగా అండగా ఉండి, బాల్య వివాహాలు లేకుండా ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం ఒక వరం లాంటిదన్నారు. ఇక నుండి భువనగిరి లోనే ఎలాంటి ఖర్చు, ఇబ్బందులు లేకుండా డయాలసిస్ సేవలు పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్సీ. ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టరు పమేలా సత్పతి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ, జిల్లా రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, భువనగిరి ఆర్‌డిఓ. భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఎంపీపీ ఎన్.నిర్మల, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు, జిల్లా ప్రభుత్వ ఏరియాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చిన్నా నాయక్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

క్రీడా మైదానాన్ని పరిశీలించిన మంత్రి

భువనగిరి పట్టణంలో గల జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో జరుగుతున్న గ్రౌండ్ లెవలింగ్ పనులను మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి.ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.



'ఎస్‌బీఆర్'లో జరిగిన ప్రమాదంపై అధికారులు నిజాలు బహిర్గతపర్చాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పోచంపల్లి మండల పరిధిలోని దోతి గూడెం గ్రామంలో గల ఎస్‌వీఆర్ ల్యాబ్‌లో జరిగిన ప్రమాదంపై అధికారులు నిజాలను బహిర్గతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం ఆ ఆధ్వర్యంలో మండల పరిధిలో ధోతి గూడెం గ్రామ పరిధిలో రసాయన పరిశ్రమ ఎస్వీఆర్ ల్యాబ్ కంపెనీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమ లోపటికి వెళ్లడం కోసం ప్రయత్నిస్తే అనుమతించలేదని దీన్నిబట్టి పరిశ్రమలో పెద్ద ప్రమాదం జరిగినట్టు అర్థమవుతుందన్నారు. తక్షణమే ఫ్యాక్టరీ అధికారులు కార్మిక శాఖ అధికారులు పరిశ్రమల సందర్శించి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంపై నిజా నిజాలు నెగ్గుతేర్చాలని ఎంతమంది కార్మికులు ప్రమాదంలో గాయపడ్డారు వారి వివరాలను పేర్లతో సహా బహిర్గత పరచాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల కార్మికులు 90శ్శాతం పైగా పరిశ్రమలో పనిచేస్తున్నారని ఎవరికి ఏం జరిగిందని సమాచారం కార్మికుల్లో గాని గ్రామంలో గాని తెలియదని అందుకే వాస్తవాలను నిగ్గుతేల్చే బాధ్యత అధికారులేదనని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల వారిని పనుల్లోకి తీసుకొని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారని అన్నారు రసాయన పరిశ్రమలో ఎన్నో సంఘటనలు పునరుత్త్వం అవుతున్న ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదని ప్రశ్నించారు. లేనియెడల సీఐటీయూ ఆధ్వర్యంలో పరిశ్రమ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి , సీఐటీయూ మాజీ మండల కన్వీనర్ ప్రసాదం విష్ణు , మండల కన్వీనర్ మంచాల మధు పాల్గొన్నారు .

విద్యుద్ఘాతంతో లైన్‌మెన్ మృతి

నవతెలంగాణ-ఆలేరురూరల్

ప్రమాదశాత్తు విద్యుద్ఘాతంతో లైన్‌మెన్ మృతిచెందిన సంఘటన సోమవారం మండలంలోని బిక్కేరు వాగు సమీపంలో జరిగింది. ఎస్సై ఇద్రిస్ అలీ ,గ్రామ రైతు గోపయ్య తెలిపిన వివరాల ప్రకారం ..గుండాల మండలం మాసంపల్లి గ్రామానికి చెందిన మేడిగుజ్జుల సోమయ్య (55) గొలనుకొండ గ్రామంలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు.ఆలేరు మండలం గొలనుకొండ గ్రామ సమీపంలో బిక్కేరు వాగు దగ్గర వ్యవసాయ బావి 33 కెవి ట్రాన్స్‌ఫారం వద్ద ఫీజు వేయడానికి వెళ్లాడు. పక్కన ఉన్నటువంటి ఫీజు చేతికి తగలడంతో విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు .మృతుడికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు.



ప్రయివేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ-డిండి

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ఉందని, మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో రూ.20.66 లక్షలతో పాఠశాలలో మన ఊరు-మన బడి మొదటి విడత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు మన ఊరు మన బడి పథకంతో ఈ ఏడాది నుండి ఇంగ్లీష్ మీడియాం విద్యతో పాటు మౌలిక సదుపాయాలు అదనపు తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, విద్యుత్తు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, కిచేన్ షెడ్లు, డైనింగ్ హాల్లు, ప్రహరీ గోడలు, డిజిటల్ క్లాస్ రూమ్స్ ల ఏర్పాటుకోసం లక్షల బడ్జెట్‌ను పాఠశాల విద్యా కమిటీ ఖాతాల్లో జమ చేసిందన్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పీఎసిఎస్ చైర్మెన్లు తుం నాగార్జున్‌రెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పేర్వాల జంగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మాల్ రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పేట రాధవెంకటయ్య, భగవంతు రావు, గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఇఓ సౌమ్య నాయక్, భాస్కర్ రెడ్డి, మేకల కాశయ్య, సతిరెడ్డి, గోరేటి వెంకటయ్య, చంద్రారెడ్డి, బోడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత


అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం డిండి మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో రూ.25 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యేశంకుస్థాపన చేశారు. ఈకార్యక్ర మంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మెన్లు తుం నాగార్జున్ రెడ్డి,మాధవరం శ్రీనివాస్ రావు, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, పంచాయతీ రాజ్ డిఇ లింగా రెడ్డి, స్థానిక సర్పంచ్ పేట రాధవెంకటయ్య, భగవంతు రావు, గోలి శ్రీనివాస్ రెడ్డి,ఎంఇఓ సౌమ్య నాయక్, భాస్కర్‌రెడ్డి, మేకల కాశయ్య,సతిరెడ్డి,గోరేటి వెంకటయ్య,చంద్ర రెడ్డి, కలిమ్,దామోదర్‌రావు, బోడ్డుపల్లి కృష్ణ, గుర్రం సురేష్, పంచాయతీరాజ్ ఏఈ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు : డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, పిఎసిఎస్ చైర్మెన్లు తుం నాగార్జున్ రెడ్డి, మాధవరం శ్రీనివాస్ రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పేర్వాల జంగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పేట రాధవెంకటయ్య, భగవంతు రావు,గోలి శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మేకల కాశయ్య, సతిరెడ్డి, గోరేటి వెంకటయ్య, చంద్ర రెడ్డి, కలిమ్, దామోదర్ రావు, బోడ్డుపల్లి కృష్ణ, గుర్రం సురేష్ పాల్గొన్నారు.

బీసీలకు రూ.50 వేల కోట్లకు బడ్జెట్ పెంచాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.50 వేల కోట్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.2023-2024 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు రూ.50 వేల కోట్లకు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా చేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఉద్యమంలో 1200 మంది బలిదానంలో 1000 మంది పైన బీసీలే ఉన్నారని, తెలంగాణ ఏర్పడిన నాటి నుండి కూడా బీసీలను చిన్నచూపు చూస్తూ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు బడ్జెట్‌లో చాలా తక్కువ నిధులు కేటాయిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీలను మోసం,దగా చేస్తూ బీసీలను ఉక్కు పాదంతో అణిచివేస్తున్నాడన్నారు.కేటాయించిన తక్కువ బడ్జెట్‌లో కూడా 50 శాతం నిధులను కూడా ఖర్చు చేయలేదన్నారు.స్థానికసంస్థలలో కూడా 35 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్లు 18 శాతానికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో మాదిరిగా ఈ సంవత్సరం కూడా 2,90,396 కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో 60 శాతం ఉన్న బీసీలకు కేవలం రెండు శాతం 6229 కోట్ల రూపాయలు మాత్రమే



కేటాయించడం చాలా దుర్మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణగౌడ్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్‌నాయుడు, నియోజకవర్గ అధ్యక్షులు మట్ట రమేష్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కందాలభాస్కర్, జిల్లా కార్యదర్శి దాసరి వెంకన్నయాదవ్, అక్కెనపల్లి శ్రీనివాస్, రాచూరి హరీష్, తండుకృష్ణ, జానకిరాములు, కత్రోజు సోమయ్య పాల్గొన్నారు.

కంటి వెలుగుపై అవగాహన పెంచండి

- ఎంపీడీవో యాదగిరి గౌడ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జీ.యాదగిరిగౌడ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక గ్రామపంచాయతీలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఆరోగ్య సిబ్బంది పట్టణంలో 18 సంవత్సరాల పైబడిన వారికి అవగాహన కల్పించి కంటి వెలుగు శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు సారా సుల్తానా, కంటి వెలుగు వైద్య అధికారి మనిషా, క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి సుభానుద్దీన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నల్లగొండ జిల్లా క్యాలెండర్‌ను సోమవారం చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, చేతి వృత్తి దారుల సంఘం జిల్లా నాయకులు అవిశెట్టి శంకరయ్యలు చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి దారుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్‌లు, రజక వృత్తి దారుల సంఘం జిల్లా నాయకులు అక్కనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, రుద్రారపు పెద్దులు, పాలమాకుల అర్జున్, నలపరాజు శేఖర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు కడగంచి నర్సింహ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే దేశం పురోగతి

- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-కేతపల్లి

బీఆర్ఎస్‌తోనే దేశం పురోగతి సాధ్యపడుతుందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. కేతేపల్లి మండలంలోని కేతేపల్లి గ్రామంలో 50 లక్షలు, కొండ కింది గూడెం గ్రామంలో 25 లక్షలు, తుంగతుర్తి గ్రామంలో 25 లక్షలు, కొత్తపేట గ్రామంలో 15 లక్షల తో వివిధ అభివృద్ధి పనులకు సోమవారం రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని చెప్పారు. పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా విస్తరింప చేసేందుకు బీఆర్ఎస్ పార్టీని స్థాపించారని చెప్పారు. దేశ బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. రాష్ట్రానికి రావలసిన నిధులను రాకుండా కేంద్రం అడ్డుపడుతుందని చెప్పారు. రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శనీయమన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కావలసినన్ని మౌలిక వసతుల కల్పన జరిగిందని చెప్పారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో కృషి చేస్తానని చెప్పారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తన మద్దతును తెలిపి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు బొప్పని స్వర్ణలత, ఎంపీటీసీ సభ్యులు ఎర్రబోయిన వెంకన్న యాదవ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, కొండకింది గూడెం సర్పంచ్ గోలి మంజుల వేణుమాధవ్ రెడ్డి, తుంగతుర్తి గ్రామ సర్పంచ్ కొండ సరిత, సైదులు గౌడ్, కొత్తపేట గ్రామ సర్పంచి బచ్చు జానకి రాములు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసే చేరికలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సారాధ్యంలో జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కొండకింది గూడెం గ్రామంలో సుమారు 200 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే లింగయ్య ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీ సభ్యులు, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వ్యకాస అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిడమనూరు

ఈనెల 15 నుండి 17 వరకు బెం బెంగాల్ రాష్ట్రంలోని హౌరా పట్టణంలో జరగనున్న వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కార్మికుల జీవన భద్రత కోసం, పార్లమెంటులో సామాజిక భద్రత చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని, ఆయన కోరారు. దేశ సంపదలో, వ్యవసాయ రంగంలో కీలకపాత్ర పోషిస్తున్న వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం కావాలని వలసలు నివారించి ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించే లక్ష్యంతో సంఘం పోరాడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ,విద్యావైద్యం, ఉపాధి కల్పించడంలో ఇప్పటివరకు ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, కార్పొరేట్ కంపెనీలకు, వ్యక్తులకు ఊడిగం చేసే పనుల్లో, దేశాన్ని, దేశ సంపదను తార దత్తం చేసే పనుల్లో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిమగ్నమై ఉందని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంపిణీ చేసి, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని, ఉపాధి హామీకి బడ్జెట్లో నిధులు తగ్గించి కేంద్ర ప్రభుత్వం పేదలను మరింత పేదలుగా ఉపాధికి దూరం చేసిందని ఆరోపించారు. వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం జరిగే మహాసభలను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని కోరారు.

శారీరదారుఢ్య పరీక్షల నిర్వాహిణకు ఏర్పాట్లు పూర్తి

అభ్యర్థులు మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ



ప్రిలిమినరీ రాత పరీక్షలో అర్హత సాధించిన కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు ఈ నెల 15 తేదీ నుండి 20 వ తేది వరకు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్పీ కే.అపూర్వరావు సోమవారం తెలిపారు. దేహదారుఢ్య పరీక్షలకు మొత్తం 4790 మంది అభ్యర్థులు అర్హత పొందినట్లు వీరిలో మహిళా అభ్యర్థులు 1388 మంది అర్హత సాధించినట్లు తెలిపారు. అభ్యర్థులకి ఎక్కడ ఎలాంటి అక్రమాలు, విమర్శలకు తావులేకుండా దేహ దారుఢ్య పరీక్షలు జరిగే గ్రౌండ్ మొత్తం సీసీ కెమెరాల నిఘా పెట్టమని, పోలీస్ ఎంపిక ప్రక్రియ మొత్తం పారదర్శకంగా కొనసాగుతుందన్నారు. ఎవరైనా తప్పుడు మార్గంలో ఉద్యోగం ఇప్పిస్తామని లేదా మీకు ఉద్యోగం వచ్చేవిధంగా సహాయం చేస్తామని చెబితే నమ్మి మోసపోవద్దని చెప్పారు. పరీక్ష నిర్వాహణలో ప్రతి అభ్యర్థి అధికారుల సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

నవతెలంగాణ-చిట్యాల



ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని మహాజన సోషలిస్టు పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి శంకర్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం చిట్యాల మండలం గుండ్రాంపెల్లి గ్రామ పరిధిలో మహాజన సోషలిస్టు పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి శంకర్ మాదిగ నాయకత్వంలో విజయవంతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాదిగలను మోసం చేస్తుందని తెలిపారు. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో నైనా ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీలు ఉద్యమాలు నిర్వహిస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు బక్రం శ్రీనివాస్ మాదిగ, బొజ్జ చిన్న మాదిగ, ఎర్రసాని గోపాల్ మాదిగ, నోముల పురుషోత్తర, పెరిక లింగస్వామి, బొజ్జ దేవయ్య, బస్సు శ్రీనివాస్, బస్సు మధు, కాసర్ల శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్ మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి బోడ సునీల్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ కందుకూరి సోమన్న , ఎంఎస్పీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్‌చార్జీ మచ్చ ఏడుకొండల్,నాగార్జున సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ మడుపు శ్రీనివాస్, నాయకులు కందుకూరి శ్రీను, వంగూరి ప్రసాద్, బుషిపాక శాంతి కుమార్ మాదిగ, గార్లపాటి ప్రసాద్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరుపోగు శివ, కందికంటి నాగేంద్ర బాబు, యాద్రాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ కొల్లూరి హరీష్, ఎంఎస్ఎఫ్ నాయకులు రమేష్, ఆదిత్య, కోట రాజు, మడుపు సూర్యం, కొత్తపల్లి మహేష్ పాల్గొన్నారు.

నేటి నుండి 14వ వార్డులో కంటి వెలుగు శిబిరం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నేటి నుండి నల్లగొండ పట్టణంలోని 14వ వార్డు మర్రిగూడలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్డుకు సంబంధించిన ప్రజలు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ సిబ్బంది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు సౌకర్యాలను కల్పించాలని సూచించారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 18 జరిగే మహాశివరాత్రి ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్డీఓ చెన్నయ్య ఆదేశించారు. సోమవారం స్థానిక తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దామర్చన మండలంలోని వాడపల్లి పుణ్యక్షేత్రం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పుణ్య స్థానాలు చేస్తారని వారికి ఇబ్బందులు కలకుండా తగిన ఏర్పాటు చేయాలని సూచించారు. దేవాలయాల వద్ద భక్తులు వచ్చేందుకు ఎలాంటి ఆటంకాలు ఉండకుండా ట్రాఫిక్ నిబంధనలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల తహసిల్దార్ ఖదీర్, ఎంపీడీవో మూర్తి, రూరల్ సీఐ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు దేవాలయాల చైర్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

బీపీ, షుగర్ రోగులకు మందులు పంపిణీ



నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మిర్యాలగూడ మండలంలోని ఆలగడప గ్రామ ప్రాథమిక వైద్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన బీపీ ,షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు పంపిణీ కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంత్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ ధనావత్ చిట్టిబాబునాయక్, పీఏసీఎస్ చైర్మెన్ వెలిశెట్టి రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ చామర్తి వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు చెదురుల శ్రీనివాస్, మండల పార్టీ కోశాధికారి లావుడి శ్రీహరి, డాక్టర్ మోయిద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పత్తికి క్వింటాకు మద్దతు ధర రూ.12 వేలివ్వాలి

నవతెలంగాణ-చండూర్



ప్రత్తికి క్వింటాకు మద్దతు ధర రూ.12 వేలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శులు మోగుదాల వెంకటేశం, జెర్రిపోతుల ధనంజయగౌడ్ అన్నారు. సోమవారం స్థానిక చండూరు మండల డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికి ప్రయివేట్ మార్కెట్‌లో విపరీతంగా ధర తగ్గిపోయిందన్నారు. వ్యవసాయ పెట్టుబడుల రేట్లు, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వలన వ్యవసాయం చేసే రైతులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యాంత్రిక వ్యవసాయ రేట్లు పెరగడం వలన వేసిన పంట దిగుబడి సరిగ్గా రాక, తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారని వారు అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి అర్ధగంటకుఒ రైతు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో మధ్య దళారుల, కమిషన్ దారుల దోపిడి నుంచి రైతులను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, గౌసియా బేగం, కొత్తపల్లి నరసింహ, బిక్షమయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులలో వేగం పెంచండి



నవతెలంగాణ-నకిరేకల్

నూతనంగా నిర్మిస్తున్న డ్రెయినేజీ నిర్మాణ పనులు వేగం పెంచాలని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు సూచించారు. సోమవారం మండలంలోని వల్లభాపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రతపై అసహనం వ్యక్తం చేశారు. డ్రెయినేజీలో పేరుకుపోయిన కూడికను వెంటనే తొలగించాలన్నారు. అనంతరం అంగన్ వాడి, ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి కిరణ్, సర్పంచ్ జయమ్మ ఎంపీటీసీ యాస్మిన్, ఉపసర్పంచ్ నయీమ్, స్థానికులు ఉన్నారు.

ఈనెల 15 న సంత్ సేవాలాల్ జయంతి నిర్వహించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వం అధికారికారికంగా నిర్వహించ తలపెట్టిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని ఈనెల 15న జరిపించాలని బంజారా ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్, బంజారా సంఘం జిల్లా నాయకులు ధీరావత్ మాన్యనాయక్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ చేన్నయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ పుట్టినరోజు నాడే జయంతి ఉత్సవాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్సవాలను అధికారుల ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించేలా కృషి చేయాలని, ఉత్సవాలు జరిపే రోజు గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా స్థానిక సెలవు లేదా ఐచ్ఛిక సెలవు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైదా నాయక్, శారద,బాలు నాయక్,రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మూసా అలీఖాన్‌కు ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ స్టార్ అవార్డు



మిర్యాలగూడ : హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో జరిగిన అవార్డు వేడుకలో ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ స్టార్ అవార్డును నటుడు, నిర్మాత, సామాజికవేత్త మూసా అలీ ఖాన్‌కు ప్రధానం చేశారు. వంశీ ఈవెంట్స్ అండ్ మోర్డ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన వేడుకకు సినీ నటుడు అలీ భార్య జుబేదా అలీ, నటి సంధ్యా జనక్ తదితర ప్రముఖుల చేతుల మీదుగా మూసా అలీ ఖాన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, అవార్డును ప్రదానం చేశారు. జుబేదా అలీ తదితర ప్రముఖులు మాట్లాడుతూ మూసా అలీఖాన్ సామాజికంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు సినిమా రంగంలోనూ ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తూ ఆత్మీయంగా నిలుస్తున్నారని అభినందించారు. అవార్డు గ్రహీత మూసా అలీ ఖాన్ మాట్లాడుతూ తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన వంశీ ఈవెంట్స్, మోర్డ్ ఫౌండేషన్ నిర్వాహకులు వంశీకృష్ణ, డాక్టర్ అందేకర్ శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంతోమంది సినీ, రాజకీయ, సామాజిక సేవా రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని విజయవంతం చేయండి

- విలేకరుల సమావేశంలో డబ్బికార్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. సోమవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా 10 లక్షల మంది రైతులు, కార్మికులు హాజరవుతున్నారని తెలిపారు. వ్యవసాయ వ్యతిరేక చట్టాలు రద్దు చేసే సమయంలో మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలని కోరారు. రైతు రుణమాఫీ చేపట్టాలని, ఉద్యమ సమయంలో చనిపోయిన రైతుల కుటుంబాలకు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చే లేబర్ కోడులను రద్దు చేయాలన్నారు. కనీస వేతన చట్టం అమలు చేసి కార్మికులను ఆదుకోవాలని చెప్పారు. ఉపాధి హామీ పథకంకు నిధులు పెంచాలని, కూలీలకు పని భద్రత కల్పించి కనీస వేతనం అమలు అయ్యే విధంగా చూడాలన్నారు. కార్మిక రైతన్న వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలన్నారు. ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, తిరుపతి రామ్మూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి గుణగంటి రామచంద్ర, వాడపల్లి రమేష్, లక్ష్మీనారాయణ చౌగాని వెంకన్న, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ నల్లగొండ కలెక్టరేట్



ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రజలు సమస్యలను తెలుపుతూ ఇచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచరాదని తెలిపారు. ప్రజావాణిలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇతర శాఖలకు చెందిన దరఖాస్తులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల పట్టాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలి

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెలలో అర్హులైన వారికి పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో పోడు భూములపై అటవీ, రెవెన్యూ, గిరిజన సంక్షేమశాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అర్హులైన వారికి పోడు భూములకు హక్కు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డీఎఫ్ఓ రాం బాబు, మిర్యాలగూడ ఆర్‌డీఓ చెన్నయ్య, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వ్యకాస అఖిలభారత మహాసభలకు తరలిన జిల్లా ప్రతినిధులు



నవతెలంగాణ-నల్లగొండ రూరల్

ఈనెల 15 నుండి 18 వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హౌరాలో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభలకు నల్లగొండ, సూర్యాపేట జిల్లాల నుండి ప్రతినిధులు సోమవారం నల్లగొండ రైల్వే స్టేషన్ నుండి తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మట్టిపల్లి సైదులు, కంబాలపల్లి ఆనంద్, జటావత్ రవినాయక్, పులుసు సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు గండమల్ల రాములు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు లంజాపెల్లి లక్ష్మయ్య, పులసరి వెంకట ముత్యం, కేవీపీఎస్ జిల్లా నాయకులు దేవరకొండ యాదగిరి, తదితరులు ఉన్నారు.

ఆదాని కుంభకోణంపై విచారణ చేయాలి

- నరేంద్ర మోడీ జాతికి క్షమాపణ చెప్పాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం
- ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట సీపీఐ ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ



ఆదాని కుంభకోణంపై విచారణ చేయాలని, పేదవాడిని పేదవాడిగా తయారు చేస్తున్న నరేంద్ర మోడీ జాతికి క్షమాపణ చెప్పాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ వద్ద ఉన్న సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎస్‌బీఐ బ్యాంక్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ఆదాని ఆర్థిక సామ్రాజ్యం గాలి బుడగ లాంటిదని, అది అవినీతి పునాదులపైన నిర్మించిన సామ్రాజ్యమని ఆరోపించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అండదండలతో ప్రపంచంలోనే రెండవ కుబేరుడుగా ఎదిగిన ఆదాని, అవినీతితో నిర్మించిన సామ్రాజ్యమే ఆదాని ఆర్థిక సామ్రాజ్యం ఎన్నో కుంభకోణాలు చేసి ప్రస్తుతం ఈ కుంభకోణం బయటకు వచ్చిన తర్వాత ఆదాని ఆర్థిక సామ్రాజ్యం పేక మెడల్లాగా కూలిపోవడంతో ఆ నష్టంతో భారతదేశ సార్వభౌమత్వ నిర్మాణానికే పెద్ద దెబ్బ తగిలిందన్నారు. దీనితో ఆ నష్టం ఆదానిది కాదు దేశ ప్రజలది అని చెప్పడం సిగ్గుచేటన్నారు. అదేవిదంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్ కార్పొరేటు సంస్థలకు మేలు చేస్తూ పేదవాడిని మరింత పేదరికంలోకి నెట్టివేసే పరిస్థితులు వచ్చాయని తెలిపారు. పేదవాడి కడుపులు కొట్టే విధంగా సబ్సిడీలను రద్దు చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం పూనుకుంతుందన్నారు. ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు లొడంగి శ్రవణ్ కుమార్, పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరస్వామి, బలుగూరి నరసింహ, బంటు వెంకటేశ్వర్లు, టీ. వెంకటేశ్వర్లు, ఆర్.అంజ చారి, గిరి రామ, మైనుద్దీన్, బరిగల వెంకటేష్, నూనె రామస్వామి, ఎండీ. జహంగీర్, చాపల శ్రీను, గాదెపాక రమేష్ రహేమాన్ శేరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ కోతలను నిరసిస్తూ ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్



వ్యవసాయానికి నాణ్యమైన 24 గంటల కరెంటును ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఏడీఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అధిక, లో వోల్టేజ్ కరెంటుతో మోటర్లు కాలిపోవడంతో వరి నారు ఎండిపోతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పందించి విద్యుత్‌శాఖ అధికారుల సమన్వయంతో కరెంటు కోతలు లేకుండా చూడాలన్నారు. అనంతరం విద్యుత్ డీఈఈకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య, దైదా స్వప్న, నాయకులు రెడ్డిపల్లి సాగర్, మాధ లింగస్వామి, కంపసాటి శ్రీనివాస్, నూకల రఘునందన్ రెడ్డి, ముద్దం విజయ్‌రెడ్డి పల్లి స్వామి, రంగు వీరయ్య పిట్ట సత్యానారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుకన్య సమృద్ధియోజన కింద లక్ష్యానికి మించి ఖాతాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సూర్యాపేట పోస్టల్ డివిజన్ పరిధిలో సుకన్య సమృద్ధి యోజన కింద 1615 ఖాతాలు లక్ష్యంగా పెట్టుకొని రెండు రోజుల్లో లక్ష్యానికి మించి 1652 ఖాతాలు తెరచి రికార్డ్ సృష్టించిందని తపాలా శాఖ సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్రంలో 0-10 ఏండ్లలోపు వయసు గల ఆడపిల్లలు 18.81 లక్షలు ఉన్నారు. ఈ ఆడపిల్లల తల్లిదండ్రులు అధిక వడ్డీ గల, అత్యంత లాభదాయకమైన ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకొని లబ్ది పొందాలని ఆయన కోరారు. 0-10 సంవత్సరాల లోపు వయస్సు గల ఆడపిల్లలు అర్హులని, పుట్టిన తేదీ ధ్రువ పత్రం, రెండు ఫోటోలు ఉండాలన్నారు. పథకంలోని ప్రత్యేక ఆకర్షణలు ఆదాయ పన్ను రాయితీ, ఆన్ లైన్ పేమెంట్ సౌకర్యం పాప ఉన్నత చదువులకు సగం సొమ్ము వాపసు తీసుకునే సౌలభ్యం, అత్యధిక 7.6శాతం వడ్డీ రేటుతో.250తో ఖాతా ప్రారంభించవచ్చన్నారు. ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా 1,50,000 రూపాయల వరకు జమ చేసుకోవచ్చన్నారు. పదేళ్ల లోపు వయసు గల ఆడ పిల్లల తల్లిదండ్రులు ఖాతా ఓపెన్ చేసి లబ్ది పొందాలని ఆయన సూచించారు. ఆయన వెంట అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎండి.నయిమొద్దీన్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మద్దిరాల

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పోలుమల్ల గ్రామానికి చెందిన పోతుగంటి శేఖరాచారి కుటుంబానికి ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణిశ్రీకాంత్ సోమవారం ఆర్థికసాయం అందజేశారు. మృతుని చిత్ర పటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ స్తులు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు మహేష్, భద్రి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

మంగళవారం 14 ఫిబ్రవరి 2023

విద్యుత్ కోతలను నిరసిస్తూ ధర్నా

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్‌సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు.పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్,మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్ మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తానని చెప్పి రోజుకు కనీసం రెండుమూడు గంటలు కూడా ఇవ్వడం లేదన్నారు.పంటలు ఎండిపోకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పొదిల సైదులు, కంటు కోటయ్య, పొడిచెట్టి రాము, మాలోతు శివనాయక్, హర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



వాసిరెడ్డి సోమిరెడ్డి మృతి సీపీఐకి తీరనిలోటు

నవతెలంగాణ-తిరుమలగిరి

వాసిరెడ్డి సోమిరెడ్డి మృతి సీపీఐకి తీరనిలోటని ఆ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు.మండలంలోని తొండ గ్రామంలో సోమిరెడ్డి సంతాపసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి చిత్రపటానికి ఆయన పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం మాట్లాడుతూ సోమిరెడ్డి భూస్వామ్య కుటుంబంలో జన్మించి మొదటి నుండి కార్మికవర్గ దృక్పథంతో కమ్యూనిస్టు పార్టీలో కొనసాగారన్నారు.మండలంలో రైతు సమస్యలపై, పేదల పక్షాన అనేక ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడవెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు ఎల్లాంలయాదగిరి, కంబాలశ్రీను,మూరగుండ్ల లక్ష్మయ్య తొట్ల ప్రభాకర్, తిరుమలగిరి మాజీఎంపీపీ కొత్తగట్టుమల్లయ్య, ఎండి ఇక్బాల్, కనుక అశోక్, తిప్పిరాల శ్రీకాంత్, ఎల్లాంల కొమురెల్లి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని మాదిగఉద్యోగులసంఘం జిల్లా అధ్యక్షులు చల్లగుండ సోమన్న మాదిగ డిమాండ్ చేశారు.ఆ సంఘం సూర్యాపేట జిల్లా శాఖ సమావేశం మండలకేంద్రంలోని యూటీఎఫ్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణబిల్లు ప్రవేశపెట్టాలని కోరారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 100రోజుల్లోనే ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెడ్తామని వాగ్దానం చేసి నేటికీ 9 ఏండ్ల ఆరునెలల కాలం పట్టిందన్నారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పార్టీలకు వచ్చే ఎన్నికలలో మాదిగ ఉద్యోగులు ఓటు అనే ఆయుధంతో దెబ్బతీస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాదిగ ఉద్యోగుల రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వి.జానకిరాములు, రాష్ట్ర కోశాధికారి జాన్‌విల్సన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపట్ల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బరపటి ప్రభాకర్, చేకూరి రమేష్, రాష్ట్ర నాయకులు దున్నశ్యామ్, బట్టు గోపి, జిల్లా కమిటీ బాధ్యులు నెమ్మాది ఉపేందర్, పిడమర్తి సైదులు, జిల్లా నాయకులు పర్వతాలు, నాగారం మండలశాఖ అధ్యక్షులు బొజ్జనాగయ్య, రొడ్డ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



జువారీ సిమెంట్ కార్మికుల సమావేశం

నవతెలంగాణ-మేళ్ళచెర్వు

మండలంలోని రామాపురం గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ప్రియాసిమెంట్, జువారి సిమెంట్ కార్మికుల సమావేశం వట్టెపు సైదులు అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా కార్మిక సమస్యలపై సర్వే చేశారు.కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 13 సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయన్నారు.ఈ పరిశ్రమల్లో కార్మికులు వేలాది మంది పనిచేస్తు న్నారన్నారు.అదేవిధంగా కార్మికులకు మేనేజ్‌మెంట్ కనీస సౌకర్యాలు కల్పించడంలో కాంట్రాక్టర్లు మేనేజ్మెంట్ విఫలమయ్యాయన్నారు.వలస కార్మికులు పనిచేస్తున్నారన్నారు.వీరికి కనీస సౌకర్యం, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.సీఐటీయూ పోరాటాల ఫలితంగా సుప్రీంకోర్టు కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలనిచెప్పినా అమలు చేయడంలో సిమెంట్ పరిశ్రమలయాజమాన్యాలు విఫల మయ్యా యన్నారు.వివిధ పరిశ్రమల్లో కార్మికులకు డ్యూటీలు 30 ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులు రక్షణ లేక చని పోతున్నారని, వారి కుటుంబాలను యాజమాన్యాలు ఆదుకోవడం లేదన్నారు.కార్మికుల సమస్యలపై రానున్న కాలంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు శీలం శ్రీను, ప్రియా సిమెంట్ అధ్యక్షులు కార్యదర్శి నాగేశ్వరరావు, ఎస్ ప్రకాష్, కాంతారావు, జువారి సిమెంట్ సంఘం అధ్యక్షుడు అన్నపురెడ్డి సీతారాంరెడ్డి, అజముద్దీన్, లక్ష్మయ్య, ఎస్ఎఫ్ జిల్లా నాయకులు సాయి, మతీన్, వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.



డెక్కన్ సిమెంట్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-పాలకవీడు

మండలపరిధిలోని భవానిపురం డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఈనెల 15న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ సీజీఎం శ్రీనివాసరాజు, జీఎం నాగమల్లేశ్వరరావు లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని బాలాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వైద్య బృందంచే శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.రావిపహాడ్, జాన్‌పహాడ్, మహంకాళిగూడెం, శూన్యపహాడ్, చెరువుతండా, కల్మెట్‌తండా ప్రజలు క్యాంపుకు రావొచ్చన్నారు.అనుభవం ఉన్న డాక్టర్లచే వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమున్న వారికి మందులు పంపిణీ చేస్తారన్నారు.ని తెలిపారు. గ్రామాల నుంచి ప్రజలు వైద్య శిబిరానికి రావడానికి, రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు యజమాన్యం తెలిపింది.

విద్యుత్ కోతలను నిరసిస్తూ ధర్నా

మోతె: అన్నదాతలు ఆరుగాలం కష్టించి పొలాలు సాగు చేస్తే కరెంటు కోతలతో ఎండిపోతున్నాయని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మం-సూర్యాపేట రహదారి మార్గంలో మామిళ్లగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు టీపీసీసీ ఆదేశాల మేరకు రాస్తారోకోకు దిగారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ పంటలు రైతులు అధిక మొత్తంలో సాగుకు ఖర్చు పెట్టి సేద్యం చేస్తే వచ్చిరాని కరెంటుకు పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పడం పచ్చి బూటకమన్నారు.రైతులు పండించే పత్తికి వరిధాన్యానికి అపరాలకు సరైన మద్దతు ధర ఇచ్చి ఆదుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు ప్రతిపక్ష పార్టీలను తమ పార్టీలో చేర్చుకోవడంలో ఉన్న ప్రేమ రైతన్నలపై కేసీఆర్ ప్రభుత్వానికి లేదని విమర్శించారు.విషయం తెలుసుకున్న ఎస్సై నాగభూషణరావు రాస్తారోకోను విరమింపజేశారు.అనంతరం నాయకులు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఉన్న అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి,జిల్లా అధ్యక్షులు బి.అశోక్, సర్పంచులు అంగోతు నాగునాయక్, ఆరె పద్మ, ఆంధ్రారెడ్డి, జి.వెంకటేశ్వరరావు, కొర్ర తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.



కంటి వెలుగులో కంటి పరీక్షలు చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో అందరూ పాల్గొని కంటి పరీక్షలు చేసుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలలో అందరూ కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు.ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుదారులు కూడా కంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఎం కోటాచలం, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



కౌసల్యమ్మ మృతి బాధాకరం

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ పీఏసీఎస్ డైరెక్టర్ కమతం వెంకటయ్య మాతృమూర్తి కమతం కౌసల్య మరణం బాధాకరమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.సోమవారం కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావుతో కలిసి పట్టణ పరిధిలోని తమ్మరలోని వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సామినేని నరేష్, బత్తిని హనుమంతరావు,తుమ్మలపల్లి భాస్కర్,పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు ప్రభాకర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి,గుజ్జాబాబు, పైడిమరి వెంకటనారాయణ, సీఈఓ మంద వెంకటేశ్వర్లు సిబ్బంది పుల్లయ్య, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

చర్చి ప్రారంభానికి ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్‌లకు ఆహ్వానం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన పీఎస్ఐన్యూహోప్ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేయాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్,జెడ్పీచైర్‌పర్సన్ దీపిక యుగంధర్‌రావులను వారి నివాసాలలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించినట్లు పాస్టర్ యాకుబ్ తెలిపారు.ఈనెల 20వ తేదీన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ చంద్రశేఖర్, మల్లెపాక వెంకన్న, మద్దెల మహేష్,తడకమళ్ల రవికుమార్,శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సమాజంలో ప్రతిఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.ఆర్బీఐ ఫైనాన్షియల్ లిటరసీ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ట్యాంక్‌బండ్ బతుకమ్మ చౌరస్తా నుంచి గాంధీపార్క్ వరకు లీడ్ బ్యాంకు మేనేజర్ చింతల బాపూజీ అధ్యక్షతన చేపట్టిన 2కె వాకతాన్‌ను కలెక్టర్ జెండాఊపి ప్రారంభించి మాట్లాడారు.బ్యాంకు ఉద్యోగులు వినియోగదారులకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.దేశంలో డిజిటల్ లావాదేవీల్లో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందన్నారు.గతంలో బ్యాంకు లోన్లు పారిశ్రామిక వేత్తలకు మాత్రమే అందుబాటులో ఉండేవని, ప్రస్తుతం సామాన్యులకు, రైతులకు ప్రతి ఒక్కరికి బ్యాంకులు లోన్లు ఇచ్చి ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నాయన్నారు. బ్యాంకులు అందిస్తున్న రుణాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని, సకాలంలో చెల్లించి అభివృద్ధిలోకి రావాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ చింతల బాపూజీ మాట్లాడుతూ ప్రజల కొరకే బ్యాంకులు పనిచేస్తున్నాయని బ్యాంకింగ్ సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.పీఎంజేజేవై, పీఎంఎస్‌బీవై పథకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ టి.కృష్ణమోహన్, డీఎస్పీ నాగభూషణం, డీఎఫ్ఓ సతీష్, మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, ఏడీపీ రామారావు, డీవైఎస్ఓ వెంకటరెడ్డి పాల్గొన్నారు.





లేబర్ కోడ్‌ల రద్దుకు ఉద్యమించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు.సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలో జరిగిన సీఐటీయూ మండల కన్వీనర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగూ లేబర్ కోడ్‌లు తెచ్చి 29 కార్మికచట్టాలను కాలగర్భంలో కలిపి వేశారని విమర్శించారు.2020లో కరోనాతో దేశం ఆర్థికంగా చితికి పోయి కార్మిక వర్గం ఉపాధి కోల్పోయి ఆకలిచావులతో బలైపోతే మరోపక్క మోడీ నిర్ణయాల వల్ల కార్పొరేటర్ల ఆస్తులు అమాంతం రూ.లక్షల కోట్లకు పెరిగాయని విమర్శించారు.ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ దిగ్గజాలైన గుజరాత్ జోడిలకు దారాదత్తం చేస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొట్టారన్నారు.బొగ్గు, రైల్వే, విమానాలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, చమురు, ఖనిజ సంపద మొత్తం ఆధాని, అంబానీ మిత్రులకు దోచిపెట్టారన్నారు.లేబర్ కోడ్‌ల రద్దుకు ఏప్రిల్ 5న పార్లమెంట్ ముందు జరిగే మహాప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం. రాంబాబు, రాధాకృష్ణ, వట్టెపు సైదులు, వరలక్ష్మీ రామ్మూర్తి, రన్‌మియా, వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.



పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

పేదలకు కార్పొరేట్‌స్థాయి వైద్యం అందించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.సోమవారం పట్టణంలో నూతనంగా నిర్మించిన సురేష్ ఆర్థోపెడిక్ వైద్యశాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.జాతీయ రహదారిపై ఉన్న నియోజకవర్గంలో పలు గ్రామాల ప్రజలు ప్రమాదాల గురై ప్రాణాపాయ స్థితిలో వైద్యశాలలకు వస్తున్నారన్నారు.అటువంటి క్షతగాత్రులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలన్నారు. దేవుడు జన్మనిస్తే ప్రాణాలు కాపాడే దేవుళ్ళు భూమిపై డాక్టర్లని వైద్యుల సేవలు ఎనలేనివి అని కొనియాడారు. ఈ సందర్భంగా వైద్యశాల యజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితరాధారెడ్డి, డాక్టర్ సురేష్, డాక్టర్ ప్రమీల శ్రీపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పైడిమర్రి సత్యబాబు, తుమ్మలపల్లి భాస్కర్, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, కందుల కోటేశ్వరరావు, గుండెల సూర్యనారాయణ, డాక్టర్ బ్రహ్మం, సాదిక్, బీఆర్ఎస్ నాయకులు సంపేట ఉపేందర్, వెంకటరత్నం, బత్తుల ఉపేందర్, వంశీ, ప్రముఖ డాక్టర్లు పాల్గొన్నారు.



శివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో పిల్లలమర్రి శివాలయాల మహా శివరాత్రి గోడ పత్రికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.కాకతీయుల నాటి శివాలయాల్లో జరిగే వేడుకలను సమన్వయంతో నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు.భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని సంబంధిత ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, ఎలక్ట్రికల్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మెన్ జెర్రిపోతుల భిక్షం, కౌన్సిలర్ బచ్చలికూర శ్రీనివాస్, నాయకులు సోమగాని లింగస్వామి, రాపర్తి శ్రీనివాస్, బంగారి శ్రీనివాస్, రాపర్తి మహేష్, ఒబల్లోజు శంకర్,కుమ్మరికుంట్ల నాగరాజు, జెర్రిపోతుల నరేందర్,డైరెక్టర్లు చెరుకుపల్లి ఉపేందర్, సట్టుసాయి, బంగారి నరేష్, ఉల్లెందుల సైదులు, కాంశెట్టి వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఎనిమిదేండ్లుగా పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవ్వడాన్ని నిరసిస్తూ ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయరహదారిని దిగ్బంధం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతిమాదిగ, ఎంఎస్పీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఏపూరి రాజు మాదిగ మాట్లాడారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తున్న బీజేపీకి చెబుతామని హెచ్చరించారు.వచ్చే ఎన్నికలలో తగిన విధంగా తమ రాజకీయ కార్యచరణ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉంటుందని హెచ్చరించారు. దిగ్బంధం చేయడంతో ట్రాఫిక్ జామ్ కావడంతో. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



ఈకార్యక్రమంలో దుప్పెల్లి అనిల్‌కుమార్‌మాదిగ, తెలంగాణ శాగంటి రమేష్‌మాదిగ, ఎంఎస్పీ నియోజకవర్గ నాయకులు వడ్డేపల్లి రామకృష్ణ, పిడమర్తి వెంకట్రావు మాదిగ, పట్టణ అధ్యక్షుడు కుడుముల శ్రీను, పట్టణ ఉపాధ్యక్షుడు ఏపూరి సత్యరాజు, పట్టణ నాయకులు సోమపంగు సురేష్,సోమపంగు నరేష్, గణపవరం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పిడమర్తి సతీష్, బల్లూరి రోశయ్య, పోలేపక ఎల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లు డ్రైవర్ల వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పెరుగుతున్న నిత్యావసరాల ధరలకనుగుణంగా రైస్‌మిల్లు డ్రైవర్ల వేతనాలు పెంచాలని టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య డిమాండ్ చేశారు.సోమవారం మిల్లు డ్రైవర్లతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.యజమాన్యం కార్మికులు ఇప్పటికే వేతనాల పెంపు విషయంలో మూడుసార్లు చర్చలు జరిగాయని తెలిపారు.పెంపులో ఒక అంగీకారానికి రాలేకపోయారన్నారు.ఐఎన్‌టీయూసీ, బీఆర్ఎస్‌కేవీ, సీఐటీయూ,టీఎన్‌టీయూసీ కమిటీల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆకం కోటేశ్వరరావు చలవాది సైదులు చింతకాయల పర్వతాలు మాట్లాడారు.యజమాన్యం నిర్లక్ష్యం చేయకుండా డ్రైవర్ల వేతనాల పెంపు విషయంలో వెంటనే న్యాయపరమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. రైస్‌మిల్లుల యాజమాన్యాలు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో చింతకాయల రాము,వీరబాబు, కంకణాల రామయ్య, సీహెచ్.మల్లయ్య, తిరుపతయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధాని మీద మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఆధాని మీద మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు.ఈ విషయమై సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బీఐ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఆధానికి ప్రభుత్వ రంగసంస్థలను కట్టబెడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తుందని విమర్శించారు.అందువల్ల ఆధానిపై మనీల్యాండరింగ్ కేసులు నమోదు చేసి జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను,అంబటి భిక్షం, ఏఐటీయూసీ నాయకులు గైగుళ్ల శ్రీరాములు అయిల నాగేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు రేఖ ఉపేందర్,పాల్వాయి నాగయ్య, ఎస్.వసంతరావు, ఎన్.సైదులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ కోతను నివారించండి

నవతెలంగాణ-కోదాడరూరల్

అప్రకటిత కరెంటు కోతను నివారించాలని, రైతులకు24 గంటలు విద్యుత్ ను వ్యవసాయానికి అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలో పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కోదాడ సబ్ డివిజన్ ఏడీఈ మెండువెంకన్నకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.రాష్ట్రంలో కరెంట్‌కోతను నివారించాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటలు కరెంటు ఇస్తానని చెప్పి నేటికీ ఆ వాగ్దానాన్ని అమలు చేయలేకపోతుందని విమర్శించారు.జిల్లావ్యాప్తంగా కొంతకాలంగా వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా విద్యుత్ కోత విధించడం మూలంగా లక్షలాది ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదన్నారు. జిల్లావ్యాప్తంగా యాసంగి వరి నాట్లు విస్తారంగా వేశారన్నారు. కరెంటు కోతతో ఎక్కడికక్కడ వరి పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని దీనివలన రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, దేవరం వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు, ప్రజా వైద్యశాల హాస్పిటల్ డాక్టర్ ఎస్.సూర్యనారాయణ, రైతుసంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, కౌలుదార్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు.



రెండో విడత కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం జలాలపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత ప్రారంభిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కంటి వెలుగు కార్యక్రమంలో అంధత్వ నివారణ చర్యలో భాగంగా వైద్య, ఆరోగ్యశాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, సర్పంచ్ కొమ్ము వెంకన్న, క్యాంప్ డాక్టర్ సమతారాణి, సూపర్‌వైజరు రామచంద్ర, లలిత, సరిత, రజిత, రజిని,ఎల్లేష్, ఆశావర్కర్స్, అంగన్వాడీ టీచర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





బెంగాల్ మహాసభలకు తరలిన వ్యకాస నాయకులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్/ఆలేరురూరల్

బెంగాల్‌లో జరుగే వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభలకు సోమవారం జిల్లా నాయకులు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లా యాదగిరి, ఉపాధ్యక్షులు జూకంటి పౌలు, సహాయ కార్యదర్శి పెంటయ్య, సైదులు, రాములక్క ఉన్నారు.

గొంగిడి దంపతుల పరామర్శ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలోని సాయి గూడెం చెందిన బైరి నర్సయ్య గౌడ్ ని ఇటీవల అనారోగ్యానికి గురికాగా ఆదివారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై పరామర్శించారు. మరో కార్యకర్త జమాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతుండగా పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కల్లుగీత సంఘం మాజీ అధ్యక్షులు మురిగాడి కాటమయ్య కుటుంబ సభ్యులను వారి నివాసంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం, దాసి సంతోష్, బైరి మహేందర్ ,పత్తి వెంకటేష్ టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతులమీదుగా మార్చి మొదటి వారంలో చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న మినీ ట్యాంక్‌బండ్ ఊరచెరువు, ఇండోర్ స్టేడియం, ఈఎస్ఐ ఆసుపత్రి, గాంధీ పార్కును పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు తనను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించి అవకాశం కల్పించారని, ఆగిపోయిన అభివృద్ధిని అధికారులతో సమీక్షించి త్వరలో పూర్తిచేస్తానని తెలిపారు. ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడి ఈఎస్ఐ ఆసుపత్రికి నూతన భవనాన్ని ఏర్పాటుచేస్తామని చెప్పారు. తంగడపల్లి రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేస్తామని, చిన్నకొండూరు రోడ్డు పనులను చేపట్టనున్నట్టు తెలిపారు. గాంధీపార్కు ఆక్రమణకు గురికాకుండా అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పాలకవర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్‌బత్తుల శ్రీశైలం, ఇన్‌చార్జీ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, నారాయణపురం జడ్పీటీసీ వీరమల్ల భానుమతివెంకటేశ్‌గౌడ్, టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, బండమీది మల్లేశం, కోరగోని లింగస్వామి, కొయ్యడ సైదులుగౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, సందగల్ల విజయ, అంతటి విజయలక్ష్మీ, కాసర్ల మంజుల, ఎమ్‌డి.బాబాషరీఫ్, సుల్తాన్ రాజు, తాడూరి శిరీష, ఉబ్బు వరమ్మ, పోలోజు వనజ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యాన్ని దెబ్బతీసేందుకు కుట్ర

- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరు మల్లేశం



నవతెలంగాణ-తుర్కపల్లి

పజా చైతన్యాన్ని దెబ్బతీసేందుకు, అనైక్యతను సృష్టించేందుకు రాజకీయాలకు కాషాయ శక్తులు మతం ,కులం రంగు పూస్తున్నాయని ,మును పెన్నడూ లేని రీతిలో సమస్యలను, సంక్షేమాన్ని వెనక్కి నెట్టి ప్రజల భావోద్వేగాలతో ఆటాడుకుంటున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం విమర్శించారు. సోమవారం మండలంలోని దాత్తాయిపల్లి గ్రామంలో ఆ పార్టీ ప్రజా ఉద్యమాలకు ఇంటింటికి తిరిగి నిధులు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో సీపీఐ(ఎం) అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుందని జిల్లా ఏర్పడిన ఏడేళ్ల కాలంలో సామాగ్రాభివృద్ధి కోసం తాగు సాగునీరు ,సాధన కోసం వ్యవసాయ కూలీ రైతాంగ సమస్యలు మహిళ కార్మిక హక్కుల రక్షణ కోసం ,విద్య వైద్యం ఉపాధి సదుపాయాలతో పాటు సామాజిక న్యాయం వృత్తి రక్షణ మూసి ప్రక్షాళన భూ నిర్వాసితుల సమస్యలపై ఉద్యమాలు చేశామన్నారు. సమస్యలు సాధించుకునేందుకు రానున్న కాలంలో జరిగే విశాలమైన పోరాటాలకు ప్రజా మద్దతు అవసరమన్నారు. ఈ క్రమంలోనే ఉద్యమ నిధి కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని చేపట్టామని ప్రజలంతా తగిన తోడ్పాటును అందిస్తున్నారన్నారు. ఏడు దశాబ్దాలుగా భారత రాజకీయ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే రాజకీయ రంగం వ్యాపారమయమైందని కార్పొరేట్ శక్తులు సంపన్న వర్గాలు రాజకీయాల్ని శాసిస్తున్నాయని ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం బలపడి దేశ సంపదలు కాజేస్తున్నాయన్నారు. (ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మండల సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య దార్ల దుర్గయ్య మంత్రి నరసింహ కళాకారులు ఎండి.జహంగీర్ దార్ల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీపీకార్మికుల పాదయాత్రను జయప్రదం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి పాండు



నవతెలంగాణ -ఆలేరుటౌన్

గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని తలపెట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి పాండు కోఆరు. సోమవారం మండల కేంద్రంలో ఆసంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం సంఫీు రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కారోబార్ వాటర్ మెయిన్స్ స్లిపర్స్ ఎలక్ట్రిషన్ తదితర సిబ్బందికి తక్కువ వేతనాలు చెల్లిస్తూ ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయనివిమర్శించారు. వయవృద్దుల పేరుతో అనేకమందిని తొలగిస్తున్నారని, పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికుల కుటుంబాల్లో అనేక ఆర్థిక ఇబ్బందుల గురవుతున్నారని పేర్కొన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఇబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాదయాత్ర ఆలేరు మండల కేంద్రానికి 15వ తేదీ నాలుగు గంటలకు రానున్నట్టు తెలిపారు. కార్మికులందరూ ఆలేరు వ్యవసాయ మార్కెట్ వద్ద పాదయాత్రకు స్వాగతం పలికి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ ,దాసి ఉప్పలయ్య , సంగి రాజు, బాజారు హమాలీ కార్మికులు అంగిరేకుల సత్యనారాయణ, గోలి జగన్, పుప్పాల నాగయ్య, రేగు బీరయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తి దారులకు బడ్జెట్లో నిధులు పెంచాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మటూరి బాలరాజుగౌడ్



నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి

చేతి వృత్తిదారులకు బడ్జెట్లో నిధులను పెంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్ అన్నారు . సోమవారం మండల పరిధిలో ధర్మ రెడ్డి పల్లె గ్రామంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి వృత్తిదారులకు గతంలో ఉన్న నిధుల కేటాయింపులో భాగంగా ఈ సంవత్సరం బడ్జెట్లో నిధులను తగ్గించడం సరికాదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి చేతి వృత్తిదారులకు తగిన బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు . చేతి వృత్తిదారులను ప్రభుత్వాలు చులకన చేస్తున్నాయన్నారు. పనులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రభుత్వాలు ఆదుకోవాల్సింది పోయి నిధులు కోత కోయడం బాధాకరమన్నారు . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి ,సభ్యులు విష్ణు ,చంద్రారెడ్డి, మధు, ప్రభాకర్, రెడ్డిపాల్గొన్నారు .

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ -భువనగిరి రూరల్



మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో జెడ్పీటీసీ నిధుల నుండి యాదవ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు , గ్రామంలో రూ.3 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఎంపీపీ నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ ముంత సతీష్ యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, నాయకులు పుట్ట వీరేష్ యాదవ్, వార్డు సభ్యులు జనగాం మహేష్, ఏడు మేకల మహేష్, పుట్టా సైదులు, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల శేఖర్ యాదవ్, యాదవ సంఘ అధ్యక్షులు శ్రీశైలం, వల్ల పర్వతాలు రాష్ట్రాలకృష్ణ రాష్ట్రాల మల్లయ్య ముంత రాములు, కాషాణి వెంకటేష్, రాచకొండ పాండు, కల్లోజు వెంకటాచారిపాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

తుక్కాపురం గ్రామజెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం రోటరీ క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో డాక్టర్ ఎం పా సహకారంతో పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేసినట్లు క్లబ్ అధ్యక్షులు బండారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ నరాల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య లు హాజరై, మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైన్ వెంకటేష్, వార్డు సభ్యులు ఎడుమేకల మహేష్, జనగాం మహేష్, క్లబ్ కార్యదర్శి నరసింహ రావు, అడ్మినిస్ట్రేటర్ ఆగేశ్వర్, కోశాధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన ప్రసాద్‌ను దేశ బహిష్కరణ చేయాలి

నవతెలంగాణ మోటకొండూరు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించే విధంగా సబ్బండ కులాల మనోభావాలనూ దెబ్బతీసే విధంగా మాట్లాడిన హమారా ప్రసాద్‌ను వెంటనే బహిరంగంగా ఉరిశిక్ష విధించాలని, లేదంటే దేశ బహిష్కరణ చేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారంమండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌ను 'నేను ఆ కాలంలో పుట్టినట్లయితే రాముడు కృష్ణుడి రహస్యాలు అనే పుస్తకం అంబేద్కర్ రాసినందుకు గాంధీజీని గాడ్సే ఏ విధంగా కాల్చాడో తాను కూడా అంబేద్కర్‌గా గాడ్సే లాగా కాల్చేవాడిని ' అని అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రసాద్ ను వెంటనే దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రసాద్ బీజేపీ పార్టీలో ఉన్నాడా లేదా రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు చొరవ తీసుకొని చట్టపరంగా ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారికి గుణపాఠం చెప్పేవిధంగా దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు.

కంటి వెలుగును పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు స్వప్న

నవ తెలంగాణ- భువనగిరి రూరల్



మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని రాష్ట్ర పరిశీలకురాలు డా. స్వప్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపు నిర్వహణ, క్యాంపు పనితీరును పరిశీలించారు. అందత్వ నివారణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ కాంచన, ఆప్టోమెట్రిస్ట్ పద్మ , సాయి ప్రసన్న, పర్యవేక్షకులు నవీన్ , సురేష్ ,ఉమా ,శోభ ఆశ కార్యకర్తలు జ్యోతి,పద్మ,నాగలక్ష్మి, పద్మ లు పాల్గొన్నారు.

మాదిగలను నమ్మించి మోసం చేసిన మోడీ ప్రభుత్వం



నవతెలంగాణ- చౌటుప్పల్ రూరల్

ఎస్సి వర్గీకరణ చేస్తామని చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి వర్గీకరణ చేయకపోవడం సిగ్గు చేటని మాదిగ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా చౌటుప్పల్ మండలం బోర్రోళ్ల గూడెం స్టేజి వద్ద జాతీయ రహదారి దిగ్బంధనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న బీజేపీ నాయకులు ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మాదిగలను మోసం చేసిందని ఆరోపించారు. వర్గీకరణ చేయకుండా కాలయాపన చేస్తే తెలంగాణలో బీజేపీకి ఒక్క సీటు రాకుండా ఎమ్మార్పీఎస్ పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయ లింగస్వామి, నాయకులు ఊదరి నరసింహ, డేవిడ్, అంజయ్య, రాజేష్, బోయ శ్రవణ్ కుమార్, బొగ్గుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల అంశం మీద కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న జాబితాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ చేపట్టిన జాతీయ రహదారి నిర్బంధం చేయకుండా మండల కేంద్రంలో ఎస్ఐ ఎండి ఇద్రిస్ అలీ ఆధ్వర్యంలో పోలీసులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మాధవ్ కిష్టయ్యతో పాటు మరికొందరిని ముందస్తు అరెస్టు చేశారు.

లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామసభ

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



మండలంలోని సర్వేల గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన డ్బుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందేందుకు అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసినందుకు సోమవారం గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో వందలాది ముంది పేదలు పాల్గొని తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. అంతకుముందే అనేకమంది పేదలు తమకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని తహసీల్దార్‌కు అర్జీ పెట్టుకున్నారు. 64 మందికి మాత్రమే ఇండ్లు నిర్మించి ఉండడంతో అర్హులను గుర్తించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభిస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం గ్రామసభ నిర్వహించి లబ్దిదారుల పేర్లను నమోదు చేసుకున్నారు. అర్జీదారులందరికీ ఇండ్లు ఇవ్వడం కుదర పని భావించిన అధికారులు ఫిర్యాదుదారుల కుదింపు కార్యక్రమానికి కోరుకుంటున్నారు.ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేపడితే ఇండ్లు దక్కని వారితో ప్రభుత్వానికి వ్యతిరేకత మొదలయ్యే ప్రమాదం ఉంది.దీంతో అధికారులు ప్రజాప్రతినిధులు ముందుకు వెళ్లలేక ఎనక్కి వెళ్ళలేక తటస్థ పరిస్థితి పడ్డారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన మొదట్లో నిర్మించిన ఈ ఇండ్లు నిర్మాణం జరిగి 10 ఏళ్ళు కావస్తున్న ఇప్పటికి పంపిణీకి నోచుకోకపోవడం ఇదే ప్రధాన కారణమని పలువురు అంటున్నారు. గ్రామ సభలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని వివరాలు వెల్లడించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు సిద్ధపడటం లేదు. మీడియాకు తగిన సమాచారం సైతం ఇవ్వడం లేదు.దీంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.మొక్కుబడిగా పంపిణీ కార్యక్రమం చేపట్టి చేతులు దులుపుకునే ప్రయత్నం కొనసాగుతుందని పలువురు విమర్శిస్తున్నారు.

క్రీడాకారులకు అండగా ఉంటా

నవతెలంగాణ - అడ్డగూడూరు

మండల పరిధిలోని రాపాక(డి) గ్రామంలో 2016-17 పదోతరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రామీణ క్రీడోత్సవాలకు టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి సోమవారం ద్వితీయ బహుమతి గెలుపొందిన డి. రాపాక గ్రామ క్రీడాకారులకు 10 వేల పదహార్లు , షీల్డ్‌ను గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిప్పలపల్లి పరుశరాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు చెరుకు వెంకన్న, ముక్కామల శ్రీశైలం, కన్న మధు, మొల్కాపూర్ వీరన్న, నిర్వాహకులు మొల్కాపురి ప్రశాంత్, చిప్పలపల్లి నవీన్, సూరారం జానీ, భాష ,గణేష్, తరుణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ నాయకుల అరెస్టు

నవతెలంగాణ - భువనగిరి

బీసీలకు అన్యాయం చేయడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి వెళ్లకుండా ఆ సంఘం నాయకులు పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి ,ఆలేరు నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు పేరపు రాములు, సాయి ని యాదగిరి, వంగరి లక్ష్మీనారాయణ, సావన్ కార్ వెంకటేష్, సంబేశ్, గాజుల క్రాంతి కుమార్, నరాల రాజు ఉన్నారు.

ఫైనాన్షియల్ లిటరసీ వారోత్సవాల పోస్టరావిష్కరణ

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఫైనాన్షియల్ లిటరసీ వారోత్సవాలు- 2023 పోస్టర్ ను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ సాధారణ ప్రజలకు అవసరమైన ఆర్థిక అవగాహన సందేశాలను వ్యాప్తి చేయడానికి, ఫైనాన్సియల్ లిటరసీ థీమ్ ఆధారిత మాస్ మీడియా ప్రచారాలను చేపట్టిందని, సురక్షితమైన డిజిటల్ లావాదేవీలను నిర్ధారించే ఉద్దేశ్యంతో "గుడ్ ఫైనాన్షియల్ బిహేవియర్ యువర్ సేవియర్" అనే థీమ్‌పై ఈ నెల 13 నుండి 17 వరకు చేపడుతున్న ప్రచార కార్యక్రమాలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ కే రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



అమరుడైన సైనికుడా సాంగ్‌ను రిలీజ్ చేసిన మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-చౌటుప్పల్

హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో సోమవారం రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అమరుడైన సైనికుడా సాంగ్‌ను రిలీజ్‌చేశారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి రంగన్న, గుండాల మల్లేశ్, రాజేశ్, ధీరజ్, రాజు, శివరామ్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

యువ టీం 5కేరన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన డీసీపీ

నవతెలంగాణ - భువనగిరి

ఈనెల 25న డ్రగ్స్, బెట్టింగ్ కి వ్యతిరేకంగా యువ టీం ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న 5కే రన్ 'సువ చైతన్యం ప్రోగ్రాం కి సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం డీసీపీ రాజేష్ చంద్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువ టీం కన్వీనర్ సూదగాని రాజు , సభ్యులు పొన్న వినోద్, మంచికంటి భాను చందర్, పొత్నక్ సన్నీ, కుసుమ సాయి తేజ, కరిపె నరేష్, జంగిటి వరుణ్, చిన్నగారి నితీష్, పట్టూరి ఉదయ్, వడిచెర్ల శరత్ యాదవ్, రాజేష్ పాల్గొన్నారు.

ఎల్ఐసీ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

నవతెలంగాణ - భువనగిరి



ప్రజల సొమ్మును ఆదాని కంపెనీలో పెట్టుబడులు పెట్టడాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడారు. ఆదాని ఆర్థిక సామ్రాజ్యం గాలి బుడగ లాంటిదన్నారు. అది అవినీతి పునాదుల పైన నిర్మించిన సామ్రాజ్యమన్నారు. నరేంద్ర మోడీ కనుసన్నలతో స్వతంత్ర భారతదేశంలో మన పెద్దలు ఎంతో కష్టంతో నిర్మించుకున్న ఎల్ఐసీ నుంచి 80 వేల కోట్లు బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి 5300 కోట్లు పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి 7000 కోట్లు ఎస్బిఐ నుండి 25 వేల కోట్లు ఇలా అనేక బ్యాంకుల నుంచి ఆదాని కంపెనీలలో నరేంద్ర మోడీ ఆదేశాలతోనే పెట్టుబడి పెట్టినట్లు బహిర్గతమవుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు రాజయ్య ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ , జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ గీతా పనివారల సంఘం జిల్లా నాయకులు పభు యాదయ్య గాజుల యాదగిరి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుపుల అభిలాష్ , తదితరులు పాల్గొన్నారు.



బీసీల బడ్జెట్ పెంచాలని వినతి

నవతెలంగాణ-రాజాపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని బీసీల జనాభా ప్రకారం బీసీలకు బడ్జెట్ కేటాయింపులు జరపాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో సోమవారం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పేరపు రాములు, ఎరుకల వెంకటేష్ గౌడ్, సాయిని యాదగిరి, బోయిన ఝాన్సీ, సాంబేష్, యాదగిరి, సత్యమ్మ, పాల్గొన్నారు.

ఆయుష్మాన్‌భవ పథకం సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ పథకం చెందిన కార్డు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య మిత్ర మొగలగాని కాటమయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెల్ల రేషన్ కార్డు వారందరూ ఈ పథకానికి అర్హులన్నారు. ప్రతి కుటుంబ సభ్యులకి 5 లక్షల రూపాయల వరకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుతుందని పేర్కొన్నారు.

వడపర్తిలో మల్లన్న జాతర

నవతెలంగాణ- భువనగిరిరూరల్



మండలంలోని వడపర్తి గ్రామంలో మల్లన్న జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఎన్నిక రెడ్డి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో, శ్రీ మల్లికార్జున స్వామి అందరూ సుఖశాంతులతో జీవించాలని స్వామివారి వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడ బోయిన బాలయ్య, పెదగొల్ల లచ్చయ్య, సంకురి శ్రీకాంత్, మెడబోఇన బాలరాజ్ , ఉడుత జంగయ్య పాండల ప్రవీణ్, బరిగే గండయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్



జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణకేంద్రంలో మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు డాక్టర్ శ్వేత ప్రియాంక చేతులమీదుగా చీరలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు లేకపోతే సమాజ మనుగడ లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి, మున్సిపల్ జవాన్ బోదుల నర్సింహా, ఫౌండేషన్ సభ్యులు పాలకుర్ల భాను, కావ్య, శిరీష పాల్గొన్నారు.

ఆలిండియా మహాసభకు తరలివెళ్లిన జిల్లా ప్రతినిధులు

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 15 నుండి 18 వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హౌరాలో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభలకు జిల్లా నుండి ప్రతినిధులు నల్లగొండ రైల్వేస్టేషన్ నుండి తరలివెళ్లారు.ఈ సందర్భంగా సోమవారం స్థానికంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు మాట్లాడారు.మహాసభలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక తీర్మానాలు చేయనున్నట్టు తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు.50 ఏండ్లు నిండిన వ్యవసాయ కార్మికులకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.18న హౌరాలో లక్షలాదిమంది వ్యవసాయ కార్మికులతో భారీ బహిరంగ సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్,ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ తదితర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు.తరలివెళ్లిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు



పులుసు సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు ,జిల్లా కమిటీ సభ్యులు ఎల్.లక్ష్మయ్య పులసరి వెంకటముత్యం, కేవీపీఎస్ జిల్లా నాయకులు దేవరకొండ యాదగిరి ఉన్నారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యతతో పాటు ర్యాంపులను నిర్మించాలి

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలో నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్లకు ఇరువైపులా ర్యాంపులు, నాణ్యతతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎంఎల్)న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్‌కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం మండలకేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో దంతాలపల్లి- సూర్యాపేట ప్రధానరహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీసీరోడ్డు నిర్మాణం అనంతరం ఇరుపక్కలా మెత్తటి మొరం పోయాల్సి ఉండగా గుండ్లు, పెద్ద పెద్ద బండరాళ్లు పోయడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా ఉంటున్నారు.సంబంధిత అధికారులు స్పందించి రాళ్లను తీసి మట్టి పొయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గంట నాగయ్య, బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు,పోలెబోయిన కిరణ్,పెద్దింటి రంగారెడ్డి, దేశోజు మధు,సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డంశ్యామ్, మున్నాఅశోక్, తదితరులు పాల్గొన్నారు.



పేదలకు ఇండ్లు, స్థలాలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని అనాజిపురం గ్రామంలోని పేదలు ఇండ్ల స్థలాలు, ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వారికి పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామంలో జరిగిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలని గత ప్రభుత్వము ఇంటి స్థలాల కోసం సర్వే నెంబర్ 53లో సుమారు 7 ఎకరాల భూమిని కొనుగోలు చేసి పేదలకు పట్టాలిస్తే నేటి ప్రభుత్వం ఆ పట్టాలు రద్దుచేసి ఇంటి స్థలాలను లాక్కొని పేదల నోట్లో మట్టి కొట్టారన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఈ ప్రభుత్వం లాక్కోడం విడ్డూరంగా ఉందన్నారు.ఇండ్లు లేక ఒకే ఇంట్లో ఇద్దరు, ముగ్గురు అన్నదమ్ములు ఉండి జీవిస్తూ ఉంటే భార్య పిల్లలతో ఇల్లు సరిపోక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు లక్కపాక ముత్తయ్య, బుల్లికొండలింగయ్య, లక్కపాకవెంకన్న, నెమ్మాది రాములు, లక్కపాక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



అధానిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అధాని స్టాక్స్ కుంభకోణంలో ఆదానిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) వేసి విచారణ జరపాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఎల్ఐసీ కార్యాలయం ముందు జాతీయ సమితి పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఖమ్మంపాటి రాము, రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతల మల్లేశ్వరి, జిల్లా నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవి, జిల్లా నాయకులు రేగటి లింగయ్య, దీకొండ శ్రీనివాస్, ఎల్ఐసి వెంకటరెడ్డి, హరికృష్ణ, నిమ్మల శేఖర్, వాడపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మోతె

పాలేరు శిబంలో ఆడ మనిషి మృత్యువు లభ్యమైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది.ఎస్ఐ నాగభూషణరావు తెలిపిన వివరాలు ప్రకారం.. మృతురాలు 30 నుండి 40 ఏండ్ల మధ్య కలిగి ఉంది. నల్లని జుట్టు,ఎరుపు రంగు, ఎత్తు 5.2 అడుగులు ఉంది.ఆమె కుడి కాలుకు నల్లని దారం కలిగి ఉంది.శవం కుళ్లిపోయి బోర్లా పడి ఉంది.వివరాలకు ఎస్సై సెల్ నెంబర్ 944070057, సీఐ ఆంజనేయులు మునగాల సెల్ నెంబర్ 8331940328 చెప్పగలరని మనవి.

గ్రామాలలో బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా కేంద్రం, గ్రామాలలో బెల్ట్, వైన్స్, షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రజానాట్య మండల జిల్లా కార్యదర్శి బాదె నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఈవిషయమై జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో శ్రీదేవికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గ్రామాలలో వైన్స్‌షాపులు, బెల్ట్‌షాపులు ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ రేట్లకు అమ్మడంపై అధికారులకు వినతిపత్రాలు అందజేసినవా పట్టించుకోవడం లేదన్నారు.సూర్యాపేట జిల్లా పరిధిలోని వైన్స్‌షాపులు చుట్టుపక్కల గ్రామాలలో బెల్ట్ షాపులు పెట్టి అమ్ముతున్నారని విమర్శించారు.అధికరేట్లకు అమ్మడం వల్ల ప్రజలు దోపిడీకి గురవుతున్నారన్నారు.అధికారులు వారిచ్చే మామూళ్లకు అలవాటు పడి పట్టించుకోవడంలేదన్నారు.గ్రామాల్లో నాటుసారా ఏరులై పారుతుందన్నారు.అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బక్కయ్య, మైబు, సైదులు,నిర్మల, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



సామాన్యుడి ఇంటివెలుగుకు శ్రీకారమే కంటివెలుగు

నవతెలంగాణ-కోదాడరూరల్

సామాన్యుడి ఇంటి వెలుగుకు శ్రీకారమే కంటివెలుగు అని ఎంపీపీ చింతా కవితారాధారెడ్డి అన్నారు.సోమవారం మండలపరిధిలోని గణపవరం గ్రామంలో ప్రభుత్వ ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం సర్పంచ్ పొట్ట శ్రీ విజయకిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మండలపు కృష్ణకుమారిశేషు, దేవాలయ చైర్మెన్ కామిశెట్టి నర్సింహారావు, గ్రామశాఖ అధ్యక్షులు ముడియాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ రమేష్‌బాబు, పోచంపుర్వయ్య, మట్టపల్లి, గడ్డంరాంరెడ్డి, జంగం రామారావు, వట్టె వెంకటేశ్వర్లు, కాసాని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై నిరసన

నవతెలంగాణ-తిరుమలగిరి

జనాభా దామాషా ప్రకారం బీసీలకు బడ్జెట్ కేటాయించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలపై నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సోమవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అందులో భాగంగానే ఈరోజు తిరు మలగిరి పట్టణ కేంద్రంలో పూలే చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం నాయ కులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వ హించారు.ఈ సంద ర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.45 లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు 2 శాతం నిధులు కేటాయించకుండా బీసీలపై ప్రేమ ఏ విధంగా ఉందో కనపడుతుందన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండులక్షలా 90 వేలా 296 కోట్ల బడ్జెట్‌లో బీసీలకు 6229 కోట్లు అంటే మూడు శాతం నిధులు కేటాయించడం ఏందని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో 54 శాతం ఉన్న బడుగు,బలహీన వర్గాలకు ఈ నిధులు కేటాయించడం ఇది ఎంతవరకు సమంజ సమన్నారు.ఈ కార్యక్ర మంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంబాటి మహేష్ గౌడ్ దేవులపల్లి గణేష్, వంగరి బ్రహ్మం, గూడూరి శ్రీనివాస్, సోమకృష్ణ ,సతీష్ కిషన్,లింగయ్య,తరుణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి,వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వర్‌రావు అన్నారు.సోమవారం పట్టణపరిధిలోని ఎనిమిదో వార్డులో గోవిందపురంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్యశిబిరాన్ని ఆ వార్డు కౌన్సిలర్ చిలకబత్తిని విజయతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల శంభయ్యయ, ములకలపల్లి రామ్‌గోపి, అమరబోయిన గంగరాజు, మెడికల్ ఆఫీసర్ జై సుష్మ,డాక్టర్ మల్లిక,డీఈఓ శివకృష్ణ,హేమలత, సాయికృష్ణ, శాంతి, శ్రీదేవి,సావిత్రి, భాస్కర్, రాజు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజురీయింబర్స్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

నవతెలంగాణ-మునుగోడు

రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 3500 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా పెళ్లి అంజి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్ మెస్ చార్జీలు 1500 నుండి 3000 పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 5 లక్షల 77 వేల మంది లబ్ధిదారులు బీసీ రుణాల కోసం ఎదురు చూస్తున్నారని తక్షణమే పెండింగ్లో ఉన్న బీసీ రుణాలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ బడ్జెట్ 20,000 కోట్లకు పెంచాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో ఆయన 51 ఫిర్యాదులను ప్రజల నుండి స్వీకరించారు. స్వీకరించిన వాటిలో రెవెన్యూ 40, విద్యాశాఖ 2, మున్సిపాలిటీలు 2, జిల్లా పంచాయతీ అధికారి 3, పోలీసు శాఖ 2, ఫారెస్ట్, ఎంప్లాయిమెంట్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరా చారి పాల్గొన్నారు.

నేటి నుంచి నవ తెలంగాణ పుస్తక ప్రదర్శన

నవతెలంగాణ- భువనగిరిరూరల్

రెడ్ బుక్ డే సందర్భంగా భువనగిరి కోర్టు పక్కన పుస్తక ప్రదర్శనను నేటి నుంచి ఈ నెల 22 వరకు నిర్వహించనున్నట్లు నవ తెలంగాణ పబ్లిషింగ్ హౌజ్ ఉమ్మడి నల్గొండ బ్రాంచ్ ఇన్‌చార్జి రఘువరన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చరిత్రలు, జీవిత చరిత్రలు, కథలు, నవలలు, బాలసాహిత్యం, సాహిత్యం, పోటీ పరీక్షలు, పట్టణంలోని పుస్తక పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

24 గంటల విద్యుత్ ఇవ్వాలి

నవతెలంగాణ- భువనగిరి

24గంటల కరెంట్ ఇవ్వాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహా రెడ్డి గ ఆధ్వర్యంలో సోమవారంజిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ . మున్సిపల్ మాజీ చైర్మెన్‌బర్రె జహంగీర్, బెండ శ్రీకాంత్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాస్ ఏర్పాటు చేయాలని దీక్ష

నవతెలంగాణ - భువనగిరి

అండర్‌పాస్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ కూర వెంకటేష్ సారథ్యంలో జిల్లాకేంద్రంలో సింగంగూడం చౌరస్తా దగ్గర సోమవారం 48 గంటలు దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తంగళ్లపల్లిరవికుమార్ మాట్లాడారు. రోడ్డుకు ఇరువైపుల సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌చార్జి పోతంశెటి వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొనకొండ రాములు, నక్కల ఆదినారాయణ పిట్టల బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం 188 వ రోజుకు చేరింది . ఈ దీక్షకి బూరెల శ్రీనివాస్ ,గుజ్జరాంచంద్రం , దేవనపల్లిరమేష్, భోగపాండు కలకుట్లకొమురయ్య, గుర్రంసిద్ధిరములు, కటకంగణేష్, బల్లవేంకటేశం,యస్.కె.హుసేన్, బొమ్మనరేశ్ మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ ,ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ రామిల్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

నవతెలంగాణ- ఆలేరురూరల్

కౌన్సిల్ సమావేశం జయప్రదం చేయాలని కోరుతూ మండలంలలో మందనపల్లి గ్రామంలో అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరబోయిన రాజయ్య, జిల్లా కోశాధికారి పిన్నపు రెడ్డి రాఘవరెడ్డి సోమవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై సమగ్రమైన చర్చ జరిపి భవిష్యత్ పోరాట కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు మోట కొండూరు మండలం ఇక్కుర్తి గ్రామంలో జరిగే జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ ,జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ ,నాయకులు కొమురయ్య ,రామచంద్రు ,స్వామి ,ఉపేందర్, మహేందర్ రెడ్డి, మైసయ్య ,వెంకటేష్, రాములు, అరుణ్ కుమార్, అంజయ్య పాల్గొన్నారు.

రక్తాన్ని నిరంతరం నిల్వ ఉంచాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల బ్లెడ్‌బ్యాంకులో రక్తాన్ని నిరంతరం నిల్వ ఉంచాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు ,పాక రమేష్ యాదవ్, ఉడుతల రమేష్, పావని, వనజ, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



22న పశుమిత్రల చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

- పశుమిత్రల యూనియన్ జిల్లా కార్యదర్శి

బోడ ఉదయ భాగ్య

నవతెలంగాణ-రాజాపేట

పశుమిత్రలకు కనీస వేతన సాధన కోసం,సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 22 న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో పశు మిత్రలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పశుమిత్రుల జిల్లా యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి బోడ భాగ్య పిలుపునిచ్చారు.సోమవారం పశు మిత్రల సమస్యలపై రాజపేట మండల సదస్సు పశుమిత్ర జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశుమిత్రులకు వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల



అధ్యక్ష,కార్యదర్శులుగా కవిత, వసుధ, ఉపాధ్యక్షులుగా శ్రీదేవిలతో పాటు తొమ్మిదిమందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పశుమిత్రలు అనిత,మౌనిక, శిరీష, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కాసింకు సన్మానం

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామానికి ప్రొఫెసర్ కాసిం సోమవారం పర్యటనకు వచ్చిన సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం నాగరాజు ఆధ్వర్యంలో వారిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మామిడాల కిరణ్, జంగా పరుశురాం, చాడ రాజు ,పోతు ప్రవీణ్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -ఆలేరు రూరల్

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాలకుంట్ల లోకేష్ జన్మదిన వేడుకలను మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ స్టేట్ కన్వీనర్ నీలం వెంకటస్వామి ,,పట్టణ అధ్యక్షులు ఎజాస్ ఎన్ ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ విక్రమ్. జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య, మైనార్టీ కార్యదర్శి మాకుసుధా, సాయి గూడెం అధ్యక్షులు ప్రభు, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సునీత దంపతులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రానికి చెందిన సముద్రాల సత్యనారాయణ రెండవ కుమారుని వివాహం రిసెప్షన్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి నిర్వహించగా వివాహ రిసెప్షన్‌కి రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేశం, ఆడెపు బాలస్వామి, జూకంటి శంకర్,జుకంటి ఉప్పలయ్య, బేతి రాములు, తదితరులు పాల్గొన్నారు.

రామనేశ్వరంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో గల రమనేశ్వరం క్షేత్రంలో సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 36 విశేష ద్రవ్యాల సమర్పణ, యంత్ర పటిష్ట, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు పాల్గొన్నారు.



వాటర్ క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలంలోని పటేల్ గూడ గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో సోమవారం గడపగడపకు వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి ,ఉప సర్పంచ్ లక్ష్మి ఆంజనేయులు ,గ్రామ శాఖ అధ్యక్షులు జాంగిర్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు సుంకరి విక్రమ్ ,పార్టీ నాయకులు గ్యార రమేష్ ,నల్ల సంపత్ ,మధు ,స్వామి ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాషలో మండల విద్యార్థి ప్రథమ స్థానం

నవతెలంగాణ-మర్రిగూడ

వరంగల్‌లో సోమవారం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి ఆంగ్లభాష పోటీలో మర్రిగూడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి జీవీ. స్టెల్లా ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు బిక్షమయ్య, ఉపాధ్యాయులు, మండల ప్రజలు, పలువురు మర్రిగూడ మండలం పేరును రాష్ట్రస్థాయిలో నిలబెట్టినందుకు స్టెల్లాను అభినందించారు.

నరేశ్‌కూతురుకు వైఎస్ షర్మిల నామకరణం

నవతెలంగాణ- ఆలేరురూరల్/ఆలేరుటౌన్

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆలేరు అసెంబ్లీ కోఆర్డినేటర్ గ్యార నరేష్ రాజశ్రీ దంపతుల కుమారునికి వైఎస్ షర్మిల చేతుల మీదుగా రాజశేఖర్ అని నామకరణం చేయించినట్టు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి నామకరణం చేయడం పట్ల దంపతులు సంతోషం వ్యక్తం చేశారు.ార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి, గ్యార రితికశ్రీ,జనగామ ఇన్‌చార్జి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



రుణాలు మాఫీ చేయాలి

నవతెలంగాణ- రామన్నపేట

బీఆర్ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలకు ముందు రైతులకు హామీ ఇచ్చిన మేరకు పంట రుణాలు ఏకకాలంలో మాఫీ చేయాలని మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ డిమాండ్ చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, మండలంలోని అన్ని గ్రామాల దళితులకు దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ మహబూబ్ అలీ, మండల కాంగ్రెస్ నాయకులు నంగునూరు యాదయ్య, నోముల లింగస్వామి, మహేశ్వరం అశోక్, మల్లికార్జున్, యుగంధర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ భ్రమరాంభ కేతమ్మ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం

నవతెలంగాణ -బొమ్మలరామరం

భ్రమరాంభ కేతమ్మ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం మండలంలోని మర్యాల గ్రామంలో వైభవంగా నిర్వహించారు. అగ్నిగుండాలు గొలుసు తెంచుట బండ్ల బోనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలోని మహిళలు బోనాలతో నైవేద్యాలను సమర్పించినారు.మొక్కులు తీసుకున్నారు, వేదమంత్రాలతో సాంప్రదాయ బద్ధంగా కన్నుల పడక కళ్యాణోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చీర ఈదయ్య, నాయిని అశోక్ యాదవ్, అండమైన నర్సింహ, చిర మల్లేష్, దండమైన బాలకృష్ణ, దండమైన రాములు, దండమైన మల్లేష్,రామస్వామి, గ్రామస్తులు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఆర్‌కు పాలాభిషేకం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని హనుమాన్‌పేట 22 వార్డు సాయిబాబా టెంపుల్ దగ్గర మున్సిపల్ ఫ్లోర్ లీడర్ భక్తుల లక్ష్మారెడ్డి చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. పేదింటి ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం కింద బ్యాంక్ అకౌంట్ వారే ఓపెన్ చేసి వారి అకౌంట్‌లో తన సొంత డబ్బు వేస్తాను అని మాట ఇచ్చి ఈనెల 18 వ తేదీ మహాశివరాత్రి రోజు వారికి ఎకౌంటు పాస్ బుక్కులు అప్పజెప్పే కార్యక్రమం చేస్తున్నందున వారికి కాలనీవాసుల ధన్యవాదాలు తెలియపుతు పాలాభిషేకం చేశారు. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే డబ్బులే కాకుండా బీఎల్ఆర్ అకౌంట్‌లో వేసే అమౌంట్ కలిపి పెద్ద మొత్తంలో అవుతున్నాయని అప్పుడు ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఈ డబ్బులు వారికి ఎంతో ఉపయోగ పడుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పగిడిమర్రి గోవర్ధన చారి తదితరులు పాల్గొన్నారు.

తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

నవతెలంగాణ-చింతపల్లి

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని సర్పంచ్ కేతావత్ బంగారి జగన్ అన్నారు. సోమవారం ప్రశాంత పూరి తండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్‌లో గ్రామపంచాయతీకి 20 లక్షల రూపాయలు కేటాయించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కేతావత్ జగన్‌నాయక్, ఉప సర్పంచ్ పరమేష్ నాయక్, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు, లలిత శీనునాయక్, సుజాత హరినాయక్, కౌసల్య మోహన్ నాయక్, పాండు నాయక్, నరేందర్ నాయక్, కేతావ శీను నాయక్, కేతావత్ అచ్చు, సేవ్య ,శ్రీను, గోపాల్, ఇస్లావత్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

దాతలు ముందుకు రావడం అభినందనీయం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించుటకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని మండల విద్యాధికారి బాలాజీ నాయక్ తెలిపారు. సోమవారం మండలంలోని యాద్గార్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 35 మంది పదవ తరగతి విద్యార్థులకు పేరుమళ్ల లలిత అంజయ్య ఆర్థిక సహకారంతో స్టడీ మెటీరియల్ను అందిస్తూ 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఈ స్టడీ మెటీరియల్ ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థులు ఉత్తమ జీపీఏతో ఉత్తీర్ణత సాధించుటకు 14 వేల రూపాయల విలువగల మెటీరియల్ అందించడానికి దాత పేరుమళ్ళ అంజయ్య ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోలా శ్రీనివాస్, దాత పెరుమల్ల లలిత, ఉపాధ్యాయులు శ్రీశైలం, వెంకటయ్య, సయ్యద్ బాబా, శైలజ, తనీష్ తదితరులు పాల్గొన్నారు.

'గిరిజనులకు 11 లక్షల ఎకరాలకు అటవీ హక్కుల పత్రాలు ఇవ్వాలి'

నవతెలంగాణ-త్రిపురారం

అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా గిరిజనులకు 11 లక్షల ఎకరాలకు అటవీ హక్కుల పత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మూడవత్ రవినాయక్ అన్నారు. సోమవారం త్రిపురారం మండలం అనుముల నర్సింహారెడ్డి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ గిరిజన సంఘం నల్గొండ జిల్లా ఆరో మహాసభ రవినాయక్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి అటవీ హక్కుల పత్రాలు ఇవ్వాలని, చెప్పిన జిల్లాలో అధికారులు చెబుతున్న లెక్కలకు ఎక్కడా పొంతన లేకుండా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పినట్టు దరఖాస్తు చేసుకున్న గిరిజన అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని లేని పక్షంలో మరో పోడు ఉద్యమాన్ని సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం తెలంగాణ గిరిజన సంఘం నల్లగొండ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా మూడవత్ రవినాయక్, కొర్ర శంకర్‌నాయక్‌లతో పాటు 22 మందిని కమిటీ సభ్యులుగా ఈ మహాసభ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం సీనియర్ నాయకులు సఫావట్ పాపా నాయక్, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దైద శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు మలోతు వినోద్‌నాయక్, ధనవత్ బాబు నాయక్, ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ, నాగార్జున సాగర్ డివిజన్ కార్యదర్శి కొర్ర సైదా నాయక్, కోరె రమేష్, రమావత్ నరేష్ నాయక్, కొర్ర రాజు నాయక్,మత్రి భాయి, చిట్టి భాయి, డి శ్రీను,నాగేశ్వరరావు, హరి,సీతారాం,రాందాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ

నేడు మర్రిగూడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జే.వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావలసిందిగా కోరారు.

ఆర్థికసాయం

నవతెలంగాణ-చందంపేట

చందంపేట మండలంలోని పాత తెల్దేవరపల్లి గ్రామంలో అకాల మరణం చెందిన శ్రీరామదాసు ఆచారి చిత్ర పటానికి బీజేపీ రాష్ట్ర నాయకులు కేతావత్ లాలు నాయక్ పుష్పాంజలి ఘటించిన ఆయన కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మండల అధ్యక్షులు పాత్లావత్ అంజి బియ్యం బ్యాగ్ పంపిణీ చేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్‌యాదవ్, కొమ్ము వెంకటయ్య, బచ్చనవోయిన వెంకట్ పాల్గొన్నారు.

రైతు ప్రయోజనాలే ప్రధాన ధ్యేయం

మార్కెట్ కమిటీ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు

రైతు ప్రయోజనాలే ప్రధాన ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలక వర్గ నూతన కమిటీ ఆధ్వర్యంలో మొదటి పాలక వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పక్షపాతి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని రైతులకు మేలు చేసే పథకాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. రైతులకు రైతు బీమా రైతు బంధు వంటి పథకాలను దేశంలో అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రం లో రైతులకు అవసరమైన అనేక కార్యక్రమాల ను ప్రభుత్వం నడిపిస్తోందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మండల వ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మెరుగు రామలింగయ్య డైరెక్టర్లు దైదా రవి తిక్కబాయిన నాగరా చిరుమిల్ల శ్రీనివాస్, గోగుల వెంకన్న, నర్సింగ్, లచ్చయ గౌడ్, మార్కెట్ కార్యదర్శి వేణు, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీల నిర్మాణాలను రాజకీయాలకతీతంగా అడ్డుకోవాలి

● మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించిన అఖిలపక్ష నాయకులు

నవతెలంగాణ-మునుగోడు

ప్రజల ప్రాణాలను హరించే ఫార్మా కంపెనీల నిర్మాణాలను రాజకీయాలకతీతంగా అడ్డుకునేందుకు నియోజకవర్గంలోని ప్రజలంతా ఏకం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిషత్ ఆవరణలో ఫార్మా కంపెనీ వ్యతిరేక మహాధర్నా కరపత్రాన్ని అఖిలపక్ష ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లోరైడ్ పీడ్డ ప్రాంతమైన మునుగోడు ప్రాంతంలో గత 60 సంవత్సరాలుగా కనీసం తాగునీరు లేక వేలాదిమంది అంగవైకల్యం తదితర వ్యాధిగ్రస్తులుగా అనుభవించిన ఈ ప్రజలు ఫార్మా పరిశ్రమల నిర్మాణంతో అనేక రోగాల బారిన పడక తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు అయ్యేంతవరకు పోరాడుతామని తెలిపారు. ఈనెల 16న జరిగే మహా ధర్నాలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేక కమిటీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్, మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల నాయకులు అంజయ్య గౌడ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురుజరామచంద్రం, బీఆర్ఎస్ మండల నాయకులు పోలగోని సైదులు గౌడ్, సర్పంచ్‌లు బొజ్జ సుజాత శ్రీను, తాటికొండ సంతోష సైదులు, యాదయ్య, ఎంపీటీసీ లు బొలుగురి లింగయ్య, ఈద నిర్మల శరత్ బాబు, వెంకటేశ్వర్లు, బొలుగురి నరసింహ, ఈ. కైలాస్ తదితరులు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని వీటీ నగర్ గోడకొండ్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. పీ ఆర్ఆర్ ఫౌండేషన్ విద్యార్థులకు మంచి మార్కులు సాధించడానికి విద్యార్థులకు మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. పీఆర్ఆర్ ఫౌండర్ చెల్లం పాండురంగారావు గాయకునిగా సమాజ సేవా కార్యక్రమాలు ఎన్నో చేయడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, ఎస్ఎంసీ చైర్మెన్ జంగయ్య, మాస భాస్కర్, కొండూరు శ్రీను, వార్డు మెంబర్ రఫియా ఖలీల్, దయాకర్, గండికోట రాజేష్, వైద్యుల ప్రవీణ్ మంజునాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరేళ్ల శ్రీనివాస్ ,అన్వర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూడా పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారని గెజిటెడ్ హెచ్ఎం కూరేళ్ల శ్రీనివాస్ తెలిపారు. ఇలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించడంలో పీఆర్ఆర్ ఫౌండేషన్, కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడంలో ముందున్నారని వారికి అభినందనలు తెలియజేశారు.

పాడి రైతులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

రాష్ట్రంలోని పాడి రైతులను ప్రోత్సహిస్తూ వారిని ఆర్థికంగా ఆదుకుంటుందని మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి అనంతరం పాడి రైతులకు విటమిన్, కాల్షియం, మినరల్స్ సప్లిమెంట్ మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాడి రైతులను ప్రోత్సహించి పాల ఉత్పత్తి పెంచేందుకు కృషి చేస్తుందని, ఇలాంటి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సల్ల హనుమత్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, స్థానిక సర్పంచ్ దిండిగాల యాదమ్మ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ వెలిశెట్టి రామకృష్ణ, నాయకులు లావుడి శ్రీహరి, రామచంద్రు, వెంకన్న, రవి, పశు వైద్యాధికారులు రమాదేవి, అనుదీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు నిరసిస్తూ ధర్నా

నవతెలంగాణ-దామరచర్ల

24 గంటలు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ, బీఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం దామరచర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ నాయకులు మాట్లడుతూ 24 గంటలు విద్యుత్ ఇస్తామని వాగ్దానం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఎక్కడ కూడా కరెంట్ సరఫరా సక్రమంగా జరగడం లేదన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి ఆరుగాలం శ్రమటోర్చి సాగు చేస్తున్న పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొన్నట్టు చెప్పారు. తక్షణమే 24 గంతులు విద్యుత్ సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం విద్యుత్ ఏఈకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దు నాయక్, డాక్టర్ సదానందం, దామరచర్ల సర్పంచ్ కిరణ్, వెంకన్న, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ వేడుకలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పీఏ పల్లి మండల పరిధిలోని కోదండపురం గ్రా మంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను సోమవారం తెల్లవారుజామున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి నూతన పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలను అలంకరించి వేదమంత్రాలు చదువుతూ అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణ వేడుకలను నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలో వివిధ గ్రామాలకు చెందిన వందల మంది భక్తులు తలంబ్రాలను తీసుకువచ్చి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ ముచ్చర్ల ఏడుకొండలు, సర్పంచ్ మైనం వెంకటయ్య, ఉపసర్పంచ్ సత్యనారాయణ ,మాజీ ఎంపిటిసి గోగు ఈరయ్య, అర్చకులు కోముందూర్ శ్రీనివాస్, శ్రీకాంత్ ,రమణ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్ చెరువు సొసైటీ డైరెక్టర్ల ఎన్నికలు

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని ఆమనగల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నికలు సోమవారం నిర్వహించారు. సొసైటీలో 183 సభ్యులు ఉండగా 22 మంది సొసైటీ ఎన్నికల్లో పోటీలో నిలిచారు. జనరల్ విభాగంలో ఏడుగురు డైరెక్టర్లకుగాను 18 మంది పోటీలో ఉండగా మహిళ విభాగంలో ఇద్దరు డైరెక్టర్లకు నలుగురు పోటీలో నిలిచారు. 183 ఓట్లకు గాను 182 ఓట్లు పోలవగా తొమ్మిది ఓట్లు తిరస్కరించబడ్డాయి. నిర్వహించిన ఎన్నికల్లో 9 మంది డైరెక్టర్లు ఎన్నికయ్యారు. ఎన్నికైనవారిలో మద్దె బోన పెద్ద వెంకన్న, చింతకాయల వీరేందర్, ఉత్తర్ల జానకి రాములు, చెన్నబోయిన శ్రీను, పేరబోయిన ఆంజనేయులు, మద్దె బోయిన చిన్న వెంకటయ్య, ఉత్తర్ల వెంకన్న, మారే పెద్ది సైదమ్మ, మద్దెన బోయిన నాగమ్మ డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ ను ఈ నెల 15న ఎన్నుకొనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు సురేష్, విజయ్ కృష్ణ, శ్యామ్ కుమార్ ,ఎండి ఆయూబ్ పాల్గొన్నారు.

దేవాలయ భూముల కౌలు వేలం

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర దేవాలయ భూములను సోమవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కౌలు వేలం నిర్వహించారు. ఆలయం పరిధిలో సుమారు 38 ఎకరాలు ఉండగా అందులో 10 ఎకరాల భూములకు వేలం నిర్వహించారు. మూడు సర్వే నెంబర్లలో కలిపి పది ఎకరాలకు లక్ష 72 వేల రూపాయలకు రైతులు వేలం పాడారు. కాగా గతంతో పోలిస్తే పత్తికి ధర తక్కువగా ఉండడం వలన రైతులు ముందుకు రాకపోవడంతో మెట్ట భూములకు వేలం నిర్వహించలేదు. గత సంవత్సరం ఎకరాకు 20000 రూపాయలు చొప్పున కౌలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన రైతులు ప్రస్తుతం 10000 కూడా ముందుకు రాకపోవడంతో రెండోసారి కూడా వేలం పాటను వాయిదా వేశారు. త్వరలోనే మిగిలిన భూములకు కూడా వేలంపాట నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో మృత్యుంజయ శాస్త్రి తెలిపారు. వేలంలో దేవాదాయ శాఖ పరిశీలకులు రమేష్, విటల్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోల పాపయ్య, రామాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబాలకు అండగా ఏఐటీయూసీ

నవతెలంగాణ-చండూర్

కార్మికుల హక్కుల కోసం పోరాటమే కాదు కార్మికులకు ఆపద ఉన్నప్పుడు ఆదుకోవడానికి కార్మికుల కుటుంబాలకు ఏఐటీయూసీ అండగా ఉంటుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని అంగడిపేట గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ నల్లగంటి సత్తయ్య ఇటీవల మరణించగా అంబర్‌పేట లారీ డ్రైవర్ యూనియన్‌లో సభ్యునిగా ఉన్న నల్లగంటి సత్తయ్యకు ఆ యూనియన్ సభ్యులందరూ కలిసి సంగం ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి 94 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దోటి వెంకన్న, పెద్ద అంబర్ పేట లారీ డ్రైవర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు డి కృష్ణ కార్యదర్శి బి మహేందర్ గౌండ్, ఎస్.పాండు, బీ. జంగయ్య, ఎం. రమేష్, కే .బిక్షపతి, అంజి రెడ్డి శాఖ కార్యదర్శి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.